నమస్తే తెలంగాణ

వికారాబాద్

వాతావరణం
గరిష్ఠం 28.9°
కనిష్ఠం 7.9°

ఆదివారం 31, డిసెంబర్ 2017 | ntnews.com | ntvikarabad.com | పేజీలు : 16





ఆసరాపై నజర్

- జిల్లాలోని రెండు మున్సిపాలిటీల్లో ఆన్‌లైన్ పింఛన్ పంపిణీపై ఇంటింటి సర్వే
- వాస్తవాలు తేల్చే పనిలో గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ : రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు అండగా ఉండేందుకుగాను ఆసరా పథకంలో భాగంగా పింఛన్ డబ్బులను పెద్ద మొత్తంలో పెంచడం జరిగింది. పింఛన్ పంపిణీలో భాగంగా పట్టణ, మున్సిపల్ ప్రాంతాల్లో ఆన్‌లైన్ విధానంలో నేరుగా పింఛన్‌దారుల బ్యాంకుల్లోనే పింఛన్ డబ్బులు జమ చేస్తుండగా,..గ్రామీణ ప్రాంతాల్లో పోస్టాఫీసుల ద్వారా పింఛన్ డబ్బులను అందజేస్తున్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో పంపిణీ చేసే పింఛన్‌లకు సంబంధించి పోస్టుమెన్ లబ్ధిదారుల వేలిముద్రలు సేకరించి పింఛన్‌లను అందజేయాలని, పట్టణ ప్రాంతాల్లో, మున్సిపాలిటీల్లో మాత్రం ప్రతీ మూడు మాసాలకోసారి బ్యాంకుల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసే యంత్రం వద్ద వేలి ముద్రలను సేకరించాలని ప్రభుత్వం ఆదేశించింది. అయితే బయోమెట్రిక్ విధానం ప్రవేశపెట్టిన తొలుత ఆన్‌లైన్ ద్వారా పంపిణీ చేసే పింఛన్‌దారుల నుంచి వేలిముద్రలను సేకరించినప్పటికీ,..తదనంతరం గత పది మాసాలుగా పింఛన్‌దారులకు నేరుగా వారి బ్యాంకుల్లో డబ్బులు జమ అవుతున్నప్పటికీ ఎలాంటి వేలిముద్రలు సేకరించకపోవడం గమనార్హం. దీంతో ఇదే అదునుగా భావించి కొందరు సిబ్బంది సహకారంతో పింఛన్ డబ్బులను స్వాహా చేస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. అయితే రాజేంద్రనగర్ మండలం బండ్లగూడలో ఆన్‌లైన్ పింఛన్ల పంపిణీలో రూ.42 లక్షల మేర పింఛన్ డబ్బును స్వాహా చేసినట్లు వెలుగులోకి రావడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆన్‌లైన్ విధానంలో పంపిణీ చేస్తున్న పింఛన్లకు సంబంధించి మున్సిపాలిటీల్లో, పట్టణ ప్రాంతాల్లో ఇంటింటి సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది.

2792 మంది పింఛన్‌దారులపై అనుమానాలు...

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని వికారాబాద్, తాండూరు మున్సిపాలిటీల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ఇంటింటి సర్వే చేపట్టారు. ఒక్కో మున్సిపాలిటీల్లో ఎనిమిది మంది సభ్యుల బృందం ఇంటింటి సర్వే చేపట్టారు. ఇప్పటికే ఈనెల 15, 16 తేదీల్లో వికారాబాద్ మున్సిపాలిటీల్లో ఇంటింటి సర్వే చేయగా, తాండూరు మున్సిపాలిటీల్లో ఈనెల 20, 21 తేదీల్లో సర్వే నిర్వహించారు. సంబంధిత సర్వేలో పింఛన్‌దారుల ఆధార్ కార్డులతోపాటు బ్యాంకు పాసు పుస్తకాలను తదితర వివరాలను అధికారులు తనిఖీ చేశారు. అయితే జిల్లాలోని రెండు మున్సిపాలిటీల్లో 10,154 మంది పింఛన్‌దారులుండగా, వీరిలో తాండూరు మున్సిపాలిటీలో 6390 మంది పింఛన్‌దారులు, వికారాబాద్ మున్సిపాలిటీలో 3764 మంది పింఛన్‌దారులు ఉన్నారు. అయితే డీఆర్‌డీఏ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించగా తాండూరులో 5305 మంది లబ్ధిదారులు తమ వివరాలను అందజేసినట్లుగా, వీరిలో 445 మంది లబ్ధిదారులకు సంబంధించి రెండు దఫాలుగా తెలిపినట్లు గుర్తించారు. అయితే ప్రస్తుతం తాండూరు మున్సిపాలిటీలో 4860 మంది లబ్ధిదారులు నిజమైన అర్హులని సంబంధిత అధికారులు ఇంటింటి సర్వేలో తేల్చారు. అదేవిధంగా వికారాబాద్ మున్సిపాలిటీలో 3764 మంది పింఛన్‌దారులుండగా,..వీరిలో 2502 మంది తమ వివరాలను అందజేసినట్లుగా, మరో 440 మంది రెండు దఫాలుగా వివరాలను నమోదు చేసినట్లుగా గుర్తించారు. అయితే రెండు మున్సిపాలిటీల్లో సర్వేకు ముందు 10,154 మంది లబ్ధిదారులుండగా, సర్వే అనంతరం 7362 మంది పింఛన్‌దారులున్నట్లు ఇంటింటి సర్వేలో తేల్చారు. అయితే మిగతా 2792 మంది పింఛన్‌దారులు రెండు మున్సిపాలిటీల్లోనూ రెండు దఫాలుగా ఇంటింటి సర్వే నిర్వహించినప్పటికీ తమ వివరాలను నమోదు చేసుకోకపోవడంతో సంబంధిత అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ వివరాలను నమోదు చేసుకోని వారిలో బోగస్ లబ్ధిదారులున్నారా లేదా మరణించిన వారి పేరిట ఇంకా పింఛన్ జమ అవుతుందా అనే వాస్తవాలను జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు తేల్చే పనిలో ఉన్నారు. మరో వారంలోగా వివరాలను అందజేయని పింఛన్‌దారులను తొలగించడంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

ఇంటింటి సర్వే పూర్తి...



నిజమైన అర్హులకే పింఛన్ డబ్బులను అందజేసేందుకుగాను ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండు మున్సిపాలిటీల్లోనూ సర్వే నిర్వహించారు. ఇంటింటి సర్వే నిన్నటితో పూర్తి అయ్యింది. వివరాలను అందజేయని లబ్ధిదారుల వివరాలను ప్రభుత్వానికి అందజేస్తాం, వీరిని తొలగించడంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. బోగస్ పింఛన్‌దారులుంటే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

– డీఆర్‌డీఏ పీడీ జాన్సన్

చక్కటి సమాజం దిశగా కృషి చేయాలి: ఎస్పీ

పరిగి, నమస్తే తెలంగాణ : మంచి ఆలోచనలు, మంచి పనులతో చక్కటి సమాజం దిశగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఎస్పీ అన్నపూర్ణ సూచించారు. పరిగిలోని శ్రీ సత్యసాయి మందిరంలో 45 రోజులపాటు బీఐఆర్‌ఈడీ, శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా శనివారం జరిగిన కార్యక్రమంలో ఎస్పీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ అన్నపూర్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని యువతకు ఈ శిక్షణా తరగతులు వారు జీవితంలో స్వయంఉపాధిద్వారా ఎదగడానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. శిక్షణ సందర్భంగా ఒక్కొక్కరిపై 4,500 రూపాయలు ఖర్చు చేయడం గొప్ప విషయమని బీఐఆర్‌ఈడీ వారిని ఎస్పీ అభినందించారు. శిక్షణతో పాటు అనేక అంశాలు బోధించడం ద్వారా ప్రతిఒక్కరిలో మంచి ఆలోచనలు వస్తాయని అన్నారు. మంచి ఆలోచనలతో చక్కటి సమాజం రూపుదిద్దుకుంటుందని ఎస్పీ అభిప్రాయపడ్డారు. ఈ శిక్షణ సందర్భంగా నేర్చుకున్న అంశాలపై మరింత అవగాహన పెంపొందింప జేసుకొని స్వయం ఉపాధి పొందడం ద్వారా ఇతరులకు ఆదర్శంగా నిలవడంతోపాటు మరికొందరికి ఉపాధి కల్పించాలని ఎస్పీ సూచించారు. తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, ప్రతిఒక్కరికి మనోధైర్యం పెంపొందుతుందని ఎస్పీ చెప్పారు. జిల్లాలో స్టూడెంట్ పోలీస్ క్యాడెట్ ప్రోగ్రామ్‌ను అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా నవాబుపేట, తాండూరు, మర్పల్లి, వికారాబాద్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 8 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులను ఎంపిక చేసి వివిధ అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. సమాజంలో పోలీసులు చేపట్టే పాత్ర, సమాజాభివృద్ధి కార్యక్రమాలు, మంచి చేయాలని సూచించడం వంటివి చేపడుతున్నామని అన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని నాలుగు పాఠశాలల్లో ఎంపిక చేసిన 154 మంది విద్యార్థులకు యూనిఫారాలు అందజేస్తున్నట్లు ఎస్పీ వివరించారు. ఒక్కో విద్యార్థికి రెండు జతల యూనిఫారాలు ఇస్తామని, ఒక యూనిఫారం కుట్టడానికి 250 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. 308 యూనిఫారాలు కుట్టే పనులు పరిగిలో శిక్షణ పొందిన మహిళలకు ఇస్తామని తద్వారా వారికి ఉపాధి కల్పించిన వారవుతామని ఎస్పీ తెలిపారు. వెంటనే ఆయా పాఠశాలల్లోని విద్యార్థులకు సంబంధించిన యూనిఫారాల మెజర్‌మెంట్స్ తీసుకొని యూనిఫారాలు కుట్టే పనులు అప్పగించడం జరుగుతుందని ఎస్పీ చెప్పారు. బ్యాంకర్ల గ్రామీణ మరియు ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ ఏసేపు మాట్లాడుతూ గ్రామీణ యువతలోని నైపుణ్యాలను వెలికితీసి వారికి చక్కటి శిక్షణ ఇవ్వడం ద్వారా స్వయం ఉపాధి వైపు వారు ఆకర్షితులయ్యేందుకు తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. తెలంగాణ, ఏపీ రాష్ట్ర ప్రభుత్వాలు, 6 పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు ఈ సంస్థలో భాగస్వాములుగా ఉన్నాయని, ప్రతి సంవత్సరం 7 బ్యాచ్‌లుగా శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి శిక్షణా కార్యక్రమం 45 పనిదినాలు ఉంటుందని ఆయన వివరించారు. శిక్షణ పొందిన ప్రతిఒక్కరు యూనిట్లు నెలకొల్పుకొని తమ కాళ్లపై తాము నిలబడడంతో



సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎస్పీ అన్నపూర్ణ

పాటు ఆర్థికంగా ఎదిగినప్పుడే సంస్థ ఉద్దేశం నెరవేరుతుందని అన్నారు. ఈ సంవత్సరం 65 శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటివరకు 63 శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి 2,232 మందికి వివిధ అంశాలలో శిక్షణ ఇచ్చామని తెలిపారు. 15 శిక్షణా కార్యక్రమాలు శ్రీ సత్యసాయి సేవా సంస్థతో కలిసి నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరిగిలో శిక్షణ పొందిన వారిలో స్వయం ఉపాధితో స్థిరపడిన వారు సత్యసాయి సేవా సమితి వారికి సమాచారం అందించాలని ఆయన సూచించారు. శిక్షణ పొందిన ప్రతిఒక్కరు స్వయం ఉపాధితో ఆయా రంగాలలో స్థిరపడాలని, ఇతరులకు ఉపాధి కల్పించాలన్నది తమ సంస్థ ప్రధాన ఉద్దేశమని ఆయన చెప్పారు. శ్రీ సత్యసాయి సేవా సమితి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అధ్యక్షుడు చలం మాట్లాడుతూ సత్యసాయి సేవా సంస్థ ద్వారా సేవ, ఆధ్యాత్మికత, విద్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యాజ్యోతి కార్యక్రమంలో భాగంగా రెండు రాష్ట్రాల్లోని 198 పాఠశాలల్లో స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, తెలంగాణలో 61 పాఠశాలల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విలేజ్ ఇంటిగ్రిటీ కింద 44 గ్రామాలలో ఏమేమి అవసరాలు ఉన్నాయి, శాస్త్ర సాంకేతిక అభివృద్ధికి ఏమి కావాలో తెలుసుకొని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. శ్రీ సత్యసాయి సేవా సమితి పరిగి వ్యవస్థాపకులు డాక్టర్ రాఘవేందర్‌రావు మాట్లాడుతూ ఈ శిక్షణతో తమ ప్రాంతంలోని మహిళలు స్వయం ఉపాధి పొందడానికి అవకాశం కలిగిందన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన వారికి జిల్లా ఎస్పీ అన్నపూర్ణ సర్టిఫికెట్లు అందజేశారు. శ్రీ సత్యసాయి సేవా సమితి ద్వారా 8 మంది మహిళలకు కుట్టు మిషన్‌లు పంపిణీ చేశారు. డీఎస్పీ శ్రీనివాస్, శ్రీ సత్యసాయి సేవా సమితి రాష్ట్ర కో–ఆర్డినేటర్ క్రిష్ణకుమార్, తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ ఇన్‌చార్జీ నివేదిత, జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌రాగూర్, మాజీ అధ్యక్షుడు రాంకుచేల్, పరిగి కన్వీనర్ అరవింద్‌రావు, ప్రతినిధులు వెంకటరెడ్డి, జీ.విజయరావు, మేఘమాల, కిషన్‌రావు, అనంత్‌రావు, హన్మంత్‌రావు, విజయ్‌సాయి, రామాంజనేయులు, గాంధీ, ఈశ్వర్‌రావు, నాగరాజు, సుజాత పాల్గొన్నారు.

వలసల నివారణకే ఉపాధి హామీ

విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సిబ్బందిపై చర్యలు తప్పవు

ప్రతి కూలీకి జాబ్‌కార్డు అందించి కూలి కల్పించాలి

డీఆర్డీఏ పీడీ జాన్సన్

కులకచర్ల మండలంలో ముగిసిన ప్రజావేదిక కార్యక్రమం

కులకచర్ల: విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకుంటామని డీఆర్డీవో జాన్సన్ పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలో భాగంగా కులకచర్ల మండల కేంద్రంలో రెండు రోజుల పాటు ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండవ రోజు నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో 13 గ్రామాలకు సంబంధించిన నివేదికలు సోషల్ ఆడిట్ సిబ్బంది చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రతి కూలీకి జాబ్‌కార్డులు అందించడంతో పాటు వారికి ప్రతి రోజు కూలీ కల్పించాలని అన్నారు. కొన్నిగ్రామాల్లో కూలీలు సక్రమంగా పనిచేయించని ఎఫ్‌ఏలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కూలీలకు ప్రభుత్వం కల్పించిన 100రోజులు పూర్తిచేయించాలని సూచించారు. వలసల నివారణకు ఉపాధిహామీ పథకాన్ని తీసుకువచ్చారని గ్రామాల నుండి ఎవరు వలసలు వెళ్లకుండా వారికి పనిలేని సమయాల్లో పనులు కల్పించాలని సూచించారు. వ్యవసాయ పనులతో పాటు ఉపాధిహామీ పనులు కూడా కల్పిస్తే వారికి జీవనోపాధి లభిస్తుందని అన్నారు. వివిధ అవకతవకలు జరిగిన వారిపై చర్యలు తీసుకుంటామని, ఉపాధి హామీ పథకాన్ని సక్రమంగా నిర్వహించేందుకు లోటుపాట్లను సరిచేసుకొని మరోసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని అన్నారు. ఉపాధిహామీ పథకంలో మండలంలో 29 గ్రామ పంచాయతీలకు గాను రూ.78840 రికవరీకి సోషల్ ఆడిట్ సిబ్బంది సూచించారని అన్నారు. 3టీఏలకు 6 గురు ఎఫ్‌ఏలకు షోకాజ్ నోటీసులు అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలలో రికవరి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ పీరంపల్లి రాజు, ఏపీవో మల్లికార్జున్, ఎంపీడీవో తారిక్ అన్వర్, కులకచర్ల ఎంపీటీసీ మాలెకృష్ణగౌడ్, ఈవోఆర్డీ సురేష్‌బాబు, వివిధ గ్రామాల ఎఫ్‌లు, టీఏలు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం పేరుతో చెడుకు పాల్పడవద్దు

హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ కృష్ణ పంతులు

వికారాబాద్, కలెక్టరేట్ : నూతన సంవత్సరం పేరుతో పాశ్చాత్య సంస్కృతికి యువత తావివ్వకుండా ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనాలి. జనవరి 1 అనేది ఆంగ్ల సంవత్సరం ప్రారంభం అవుతుంది. ఇది కేవలం తేదీలను చూసుకోవడానికి పనికి వస్తుందని హిందూ ఉత్సవ సమితి కన్వీనర్, శ్రీ రామ మందిరం పూజారి కృష్ణ పంతులు తెలిపారు. నూతన సంవత్సరం అంటే తెలుగు వారందరికీ ఉగాది పర్వదినం అని తెలియపర్చారు. కొత్త సంవత్సరం వస్తుందన్న ఆనందమో..పాత సంవత్సరం పోతుందన్న బాధతోనే మద్యం వంటివి సేవించి ఆరోగ్యాలు పాడు చేసుకోరాదు. దైవారాధన వంటి కార్యక్రమాల్లో పాల్గొని మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవాలి. పూజా కార్యక్రమాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు అయ్యేలా దైవ కార్యక్రమాలు చేపట్టాలి. అనాథ పిల్లలకు, వృద్ధులకు సేవ చేసేందుకు సమయాన్ని కేటాయించాలి. జల్సాల్లో లభించే ఆనందం కన్నా ఇతరులకు సేవ చేసేదాని వల్ల కలిగే ఆనందం మాటల్లో చెప్పలేనిదిగా ఉంటుంది. ఈ దిశగా యువత అడుగులు వేయాలి.

నమస్తే తెలంగాణ

వికారాబాద్

వాతావరణం
గరిష్ఠం 28.9°
కనిష్ఠం 7.9°

ఆదివారం 31, డిసెంబర్ 2017 ntnews.com ntvikarabad.com పేజీలు : 16



కొడంగల్‌లో కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

రైతులకు అన్నివేళలా
అండగా ఉంటాం

- కంది క్వింటాలుకు రూ.5450 మద్దతు ధర
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 12, జిల్లాలో 7 కొనుగోలు కేంద్రాలు
- జనవరి ఒకటి నుంచి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి
- కొడంగల్‌లో నూతన కొనుగోలు కేంద్రం ప్రారంభం

16

సర్వేలో వృద్ధుల వివరాలు సేకరిస్తున్న సిబ్బంది



ఆసరాపై నజర్

రాష్ట్రంలో ఆసరా పింఛన్ల పంపిణీలో భారీగా అవకతవకలు జరుగుతున్నాయంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో సర్కార్ ప్రత్యేక దృష్టి సారించింది. టీఆర్ఎస్ సర్కార్ వచ్చాక వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఇచ్చే పింఛన్‌ను పెద్దమొత్తంలో పెంచడంతో అవినీతి కూడా అదే స్థాయిలో పెరిగిందని విమర్శలు వస్తున్నాయి. తాజాగా, రాజేంద్రనగర్ మండలం బండ్లగూడలో ఆన్‌లైన్ పింఛన్ల పంపిణీలో రూ.42 లక్షల మేర స్వాహా చేసినట్లు వెలుగులోకి రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటి సర్వే చేసి, వివరాలు సేకరించి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొదటగా పట్టణాలు,మున్సిపాలిటీల్లో సర్వే చేయాలని ఆదేశించింది. ఈ ప్రాంతాల వారికి ఆన్‌లైన్ ద్వారా ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుంది. ఇందుకోసం ప్రతి మూడు నెలలకొకసారి బ్యాంకుల్లో ఏర్పాటు చేసిన బయోమెట్రిక్ మిషన్‌లో పింఛన్‌దారులు వేలిముద్రలు నమోదు చేసుకోవాలి, అలా వచ్చిన వారికే డబ్బులు అందజేస్తున్నారు. అయితే, వికారాబాద్, తాండూరులో గత పది నెలలుగా పైసలు అకౌంట్లలో జమ అవుతున్నా, ఫింగర్‌ప్రింట్లు మాత్రం తీసుకోకపోవడం గమనార్హం. కొంతమంది అక్రమార్కులు బ్యాంకు సిబ్బందితో కుమ్మక్కై పింఛన్ డబ్బులు స్వాహా చేసినట్లు ప్రభుత్వం గుర్తించింది. ఇక, రెండు మున్సిపాలిటీల్లో సర్వేకు ముందు 10,154 మంది, సర్వే అనంతరం 7362 మంది పింఛన్‌దారులున్నట్లు ఇంటింటి సర్వేలో తేలింది. మిగిలిన 2792 మంది సర్వేలో తమ వివరాలు నమోదు చేసుకోకపోవడం పట్ల అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే, వీరిలో బోగస్ ఎవరైనా ఉన్నారా.. లేదా చనిపోయిన వారి పేరుపై ఇంకా పింఛన్ జమ అవుతుందా అనే అంశాన్ని గ్రామీణాభివృద్ధి శాఖ తేల్చనుంది.

- వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ

- జిల్లాలోని రెండు మున్సిపాలిటీల్లో ఆన్‌లైన్ పింఛన్ పంపిణీపై ఇంటింటి సర్వే
- నిజమైన లబ్ధిదారులకే అందేలా చర్యలు
- పదినెలలుగా వేలిముద్రలు లేకుండానే ఖాతాల్లో డబ్బులు జమ
- సర్వేకు ముందు 10,154 మంది.. తర్వాత 7362 మంది గుర్తింపు
- సర్వేలో వివరాలు అందించని 2792 మంది
- వాస్తవాలు తేల్చే పనిలో గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు

2



నయా
జోష్...

- నూతన సంవత్సర వేడుకలకు సిద్ధమైన జిల్లా వాసులు
- ముస్తాబైన ప్రైవేటు విద్యా, వ్యాపార సంస్థలు
- ఆఫర్లతో హోటళ్లు, దుకాణాలు, బేకరీల్లో కొనుగోళ్ల సందడి
- అందుబాటులో రకరకాల కేకులు, వంటకాలు
- ఇతరుల స్వేచ్ఛకు భంగం కలిగించొద్దని ఎస్పీ అన్నపూర్ణ సూచన
- డీజే, మద్యం సేవించి రోడ్డెక్కితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

8



వికారాబాద్‌లో విక్రయానికి సిద్ధంగా ఉన్న కేకులు



కులకచర్లలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఆర్డీవో జాన్సన్

వలసల నివారణకే
ఉపాధి హామీ

- విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సిబ్బందిపై చర్యలు తప్పవు
- ప్రతి కూలీకి జాబ్‌కార్డు అందించి కూలి కల్పించాలి
- డీఆర్డీవో పీడీ జాన్సన్
- కులకచర్ల మండలంలో ముగిసిన ప్రజావేదిక కార్యక్రమం

2

ఘనంగా కృష్ణస్వామి జాతర షురూ

స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి

బొంరాస్‌పేట : మండలంలోని దుద్యాల గ్రామానికి సమీపంలోని కృష్ణగిరిపై వెలసిన కృష్ణస్వామి జాతర ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 6 గంటలకు ఆంజనేయస్వామికి సింధూర పూజ నిర్వహించారు. 8.15 గంటలకు గ్రామంలోని శ్రీ వీరాంజనేయస్వామి మందిరం నుంచి జల కుంభాలతో ఊరేగింపు , పల్లకీసేవ నిర్వహించారు. 10.30 గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమం, మధ్యాహ్నం 1 గంటకు అన్నదానం చేశారు. సాయంత్రం 4.30 గంటలకు మునిస్వామి వారిచే సత్సంగ సభ ఏర్పాటు చేశారు. రాత్రి 8.30 గంటలకు వీరాంజనేయ భజన మండలి భక్తులచే అడుగుల భజన ప్రదర్శన , జుంటుపల్లి బొప్పల వెంకటయ్య ఆధ్వర్యంలో తోలుబొమ్మలాట ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ ఉత్సవాల సందర్భంగా దుద్యాలతో పాటు వివిధ గ్రామాల ప్రజలు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.



ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి, నాయకులు

ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు

జాతర సందర్భంగా కృష్ణస్వామిని ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి సాయంత్రం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పూజారులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కో- ఆర్డినేటర్ మహేందర్‌రెడ్డి, పార్టీ నాయకులు ఎల్లప్ప, నరేష్‌గౌడ్, బసిరెడ్డి ఉన్నారు. కృష్ణగిరిపై వెలసిన ఆలయానికి రోడ్డు లేకపోవడంతో ఎమ్మెల్సీ చొరవ తీసుకుని రోడ్డును నిర్మించారు. దీంతో భక్తులకు సౌకర్యంగా మారిందని సంతోషం వ్యక్తం చేశారు.

ఏడుగురు కానిస్టేబుళ్ల బదిలీ

బొంరాస్‌పేట : పరస్పర బదిలీల్లో భాగంగా బొంరాస్‌పేట పోలీస్ స్టేషన్ నుంచి ఏడుగురు కానిస్టేబుళ్లు మహబూబ్‌నగర్‌కు బదిలీ అయ్యారు. వారిలో చైతన్య, శ్రీనివాస్, రమేశ్, వెంకట్రాములు, మల్లికార్జున్, మౌలానా, సురేష్‌లు ఉన్నారు. వీరికి పాస్‌పోర్టులు ఇచ్చి రిలీవ్ చేసినట్లు ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. వీరి స్థానంలో మహబూబ్‌నగర్ జిల్లా మహ్మదాబాద్ పీఎస్‌లో పనిచేస్తున్న కానిస్టేబుళ్లు రాజు, నాగేంద్రప్ప, వెంకటేశ్‌గౌడ్, శ్రీను ఇక్కడికి వచ్చారు. గత నెలలో ఏఎస్‌ఐగా పదోన్నతి పొందిన మల్లయ్య నాగర్‌కర్నూల్ జిల్లాకు బదిలీపై వెళ్లారు.

దివ్యాంగులకు రాయితీ బస్‌పాస్ క్యాంపు

కొడంగల్, నమస్తే తెలంగాణ : వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో 50 శాతం రాయితీతో దివ్యాంగులకు బస్‌పాస్ సౌకర్యాలకు గాను ప్రత్యేక క్యాంపును నిర్వహిస్తున్నట్లు వీహెచ్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కావలి నర్సింహులు తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ వచ్చే నెల 2న దివ్యాంగులకు బస్‌పాస్ సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రత్యేక క్యాంపును ఏర్పాటు చేసినట్లు సౌకర్యాలు పొందే వారు పూర్తి వివరాల కోసం ఫోన్ నం. 91821905 49ను సంప్రదించాలని కోరారు. హాజరయ్యేవారు సదరం సర్టిఫికెట్,ఆధార్ జిరాక్స్ కాపీలతో పాటు ఫొటో తీసుకొని రావాలని సూచించారు.

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న సర్పంచ్ ఎల్లమ్మ

కొడంగల్, నమస్తే తెలంగాణ : గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని, అప్పుడే గ్రామం అభివృద్ధి పథంలో పయనిస్తుందని సర్పంచ్ ఎల్లమ్మ, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు సూచించారు. శనివారం మండలంలోని హస్నాబాద్‌లో పంచాయతీ కార్యాలయ ఆవణలో సమావేశం ఏర్పాటు చేసి గ్రామజ్యోతిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి ముఖ్యంగా ఏడు అంశాలను గుర్తించుకోవాలని, తాగునీరు, విద్యా, ఆరోగ్యం, వ్యవసాయం, పరిశుభ్రత తదితర వాటిపై అవగాహన పెంచుకుంటే గ్రామం అభివృద్ధిని సాధిస్తుందన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జనను విడనాడి, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు తోడ్పడాలని సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణంపైనే ఆరోగ్యం ఆధారపడి ఉందని, ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని నిర్మాణాలు చేపట్టుకోవాలని చెప్పారు. గ్రామాభివృద్ధిపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉంది కాబట్టి గ్రామం సస్యశ్యామలంగా ఉంటేనే ముందుకు సాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మారెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కృష్ణ, ఎన్‌జీవో ప్రభావతి, వార్డు సభ్యులు అంజలయ్య, శకనమ్మలతో పాటు గ్రామజ్యోతి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పుట్టిన ఊరికి సేవ చేయడంలోనే ఆనందం

మాజీ డీఎస్పీ దేవదర్శన్

ధారూరు : కన్న ఊరిని వదిలి పట్టణాల్లో స్థిర పడటం ఊహాజనితమని.. పుట్టినఊరితోనే అనుబంధాలు మెరుగుపడుతాయని మాజీ డీఎస్పీ దేవదర్శన్ వ్యక్తం చేశారు. తనను ఉన్నతుడిగా తీర్చిదిద్దిన గ్రామానికి ఏదో ఒక సేవ చేయాలన్న దృక్పథంతోనే శనివారం తన భార్య పేరిట ఇలాంటి శిబిరాన్ని ఏర్పాటు చేశారు న్నారు. పుట్టిన ఊరికి ఏదో ఒకటి చేయాలన్న తపనతోనే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసి వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేయడం, కంటి చూపు లేని వారికి కంటి చూపునిచ్చేందుకు అవసరమగు పరికరాలను అందజేయడంలో ఎంతో ఆనందముందన్నారు. జైదుపల్లిలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో 80 మంది వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశామని, 58 మందికి కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను పంపిణీ చేశామని తెలిపారు. క్రిస్మస్‌ను పురస్కరించుకుని ఇలాంటి సేవలు చేయడం ఆనందంగా ఉందన్నారు. సర్పంచ్ సంతోష , వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



జైదుపల్లిలో దుప్పట్లను పంపిణీ చేస్తున్న మాజీ డీఎస్పీ దేవదర్శన్ దంపతులు

మూడో రోజూ యూడైస్ ఫారాల పరిశీలన



దళితవాడ పాఠశాలలో యూడైస్‌ను పరిశీలిస్తున్న అధికారి

బొంరాస్‌పేట : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో యూడైస్ ఫారాల పరిశీలన శనివారం మూడో రోజు కూడా కొనసాగింది. దుద్యాల దళితవాడ పాఠశాలలో జిల్లాస్థాయి అధికారి యూడైస్ పరిశీలనతో పాటు సీసీఈ అమలు, టాయిలెట్స్, విద్యుత్ సౌకర్యం, విద్యార్థుల హాజరు, నమోదు, చైల్డ్ ఇన్ ఫో తదితర అంశాలను పరిశీలించారు. అధికారి వెంట హెచ్ఎం రాజారత్నం, సీఆర్‌పి బావు సింగ్ ఉన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి

వికారాబాద్ రూరల్ : విద్యార్థులు ఒక లక్ష్యాన్ని పెట్టుకొని సాధించే దిశగా ముందుకు సాగాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లాల్ మహ్మద్ పేర్కొన్నారు. శనివారం వికారాబాద్ మండల పరిధిలోని మద్గుల్‌చిట్టంపల్లిలోని న్యూ బ్రిలియంట్ గ్రామర్ స్కూల్‌లో స్వ పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులు గురువులు బోధించిన పాఠాలను శ్రద్ధగా నేర్చుకొని ఉత్తమ ప్రతిభావంతులుగా తయారు కావాలన్నారు. ప్రతి పిల్లవాడికి క్రమ శిక్షణ కలిగి ఉండాలన్నారు. పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి పోటీ పడి చదివితే తప్పా లక్ష్యాన్ని చేరుకోలేమన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యలో ఎస్ఎంసీల పాత్ర కీలకం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో

బొంరాస్‌పేట : విద్యా వ్యవస్థలో ఎస్ఎంసీల పాత్ర ఎంతో కీలకమని మండల విద్యాధికారి క్యాకోటి రాంరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసీ కమిటీలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బోధన, బోధనేతర అంశాలు, బడిపిల్లల హాజరు, నమోదు, మధ్యాహ్న భోజనంపై ఎస్ఎంసీలు దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలల్లో సమాజం పాత్ర ఎంతో అవసరమని, విద్యాశాఖ, సమాజం రెండింటి సమన్వయం, సారథ్యంలో పాఠశాలలు మరింత బలోపేతమవుతాయని వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల బోధనను ఎస్ఎంసీ సభ్యులు పరిశీలించి సూచనలు, సలహాలు ఇవ్వాలని ఎంఈవో సూచించారు. విద్యాహక్కు చట్టం, బాలికావిద్య, బాలికల హక్కులు వంటి అంశాలపై ఎస్ఎంసీ సభ్యులకు అవగాహన కల్పించారు. సమావేశంలో చౌదర్‌పల్లి జీహెచ్ఎం రమేశ్‌బాబు, దుద్యాల హెచ్ఎం నెహ్రూ చవాన్, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఎస్ఎంసీ చైర్మన్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో క్యాలెండర్ల ఆవిష్కరణ



పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో



యూటీఎఫ్ క్యాలండర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

బొంరాస్‌పేట : మండలంలోని పీఆర్టీయూ, తపస్, యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో 2018 నూతన సంవత్సరం క్యాలెండర్లను శనివారం ఎంఆర్‌సీ కార్యాలయంలో ఎంఈవో రాంరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఏడాదిలో విద్యారంగం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయు లు అంకితభావంతో పనిచేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని కోరారు. పీఆర్టీయూ, తపస్, యూటీఎఫ్ సంఘాల మండల అధ్యక్షులు ఆనంద్‌రావు, వెంకటేశ్, వెన్నెల సత్యం మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటు న్న సమస్యలు పరిష్కరించడానికి ఉపాధ్యా య సంఘాలు ముందుంటాయన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధా నం అమలులోకి తెచ్చే వరకు పోరాడుతామని చెప్పారు. కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు కాశీపతి, మెరాజ్, రామన్‌గౌడ, అనిల్, యూటీఎఫ్ నాయకులు మల్లికార్జున్, టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

45. హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు ఏ తేదీన జరిగాయి?
1) నవంబర్ 8 2) నవంబర్ 9
3) నవంబర్ 10 4) నవంబర్ 7

46. ఐక్యరాజ్యసమితి రూపొందించిన స్వచ్ఛ నగర జాబితాలో మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన రాష్ట్రం?
1) కేరళ 2) తమిళనాడు
3) ఒడిశా 4) తెలంగాణ

47. భారత అంతరిక్ష విభాగం ఏ సంవత్సరంలో ఏర్పాటైంది?
1) 1969 2) 1972 3) 1975 4) 1979

48. పీఎస్ఎల్వీలోని ఏదశను 'వికాస్' అని అంటారు?
1) మొదటి 2) రెండో 3) మూడో 4) నాలుగో

49. మొదటి రీయూజబుల్ లాంచ్ వెహికల్ (ఆర్ఎల్వీ-టీడీ)ను ఇస్రో ఎప్పుడు ప్రయోగించింది?
1) 2016, మే 2) 2016, జూన్
3) 2016, జూలై 4) 2016, ఆగస్టు

50. భారత్ తొలిసారిగా రాకెట్‌ను ఎప్పుడు ప్రయోగించింది?
1) 1963, నవంబర్ 21 2) 1975, ఏప్రిల్ 1
3) 1969, ఆగస్టు 15 4) 1975, ఏప్రిల్ 19



2018 కామన్వెల్త్ క్రీడల్లో క్రీడాంశాలు ఎన్ని?

కరెంట్ అఫైర్స్ & జీకే

వేముల సైదులు
జీకే & కరెంట్ అఫైర్స్ నిపుణులు
ఆర్‌సీ రెడ్డి స్టడీ సర్కిల్
హైదరాబాద్



1. 105వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ (మణిపూర్‌లో) ఎప్పటి నుంచి ఎప్పటి వరకు నిర్వహించనున్నారు. ?
1) జనవరి 3 నుంచి 5 వరకు
2) జనవరి 3 నుంచి 7 వరకు
3) మార్చి 5 నుంచి 7 వరకు
4) మార్చి 18 నుంచి 22 వరకు

2. జనవరిలో స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగనున్న ప్రపంచ ఆర్థిక సదస్సు ఎన్నోది?
1) 48 2) 47 3) 46 4) 45

3. ఫిబ్రవరి 14 నుంచి 17 వరకు అంతర్జాతీయ ఖనిజ సదస్సును ఏ నగరంలో నిర్వహించనున్నారు?
1) బెంగళూరు 2) మైసూరు
3) హైదరాబాద్ 4) ముంబై

4. జనవరి 24 నుంచి 26 వరకు అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సు ఏ నగరంలో నిర్వహించనున్నారు?
1) ముంబై 2) విశాఖపట్నం
3) చెన్నై 4) హైదరాబాద్

5. కింది వాటిలో ఫిబ్రవరి 22 నుంచి 24 వరకు హైదరాబాద్‌లో ఏ సమావేశాలు జరుగనున్నాయి?
1) పర్యావరణం 2) ఏషియన్
3) జీవవైవిధ్యం 4) ఐటీ కాంగ్రెస్

6. ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు హైదరాబాద్‌లో అంతర్జాతీయ ఐటీ కాంగ్రెస్ సదస్సు ఎక్కడ నిర్వహించనున్నారు?
1) హెచ్ఐసీసీ 2) ఎల్‌బీస్టేడియం 3) హైటెక్‌సిటీ
4) మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రం

7. రాష్ట్రంలో కొత్తగా ఎన్ని లెదర్ పార్కులను ఏర్పాటు చేయనున్నారు?
1) 6 2) 7 3)8 4) 9

Gold Coast 2018
XXI Commonwealth Games

8. కామన్వెల్త్ క్రీడలు -2018 ఆస్ట్రేలియాలోని గోల్డ్‌కోస్ట్‌లో జరుగనున్నాయి. ఇందులో ఎన్ని క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు.
1) 20 2) 14 3) 15 4) 18

9. 2017, డిసెంబర్ 28 నాటికి భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పడి ఎన్నేండ్లు పూర్తయ్యాయి?
1) 122 2) 133 3) 134 4) 135

10. ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌గా విశ్వనాథన్ ఆనంద్ నిలిచాడు. ఈ టోర్నీని ఏ దేశంలో నిర్వహించారు?
1) ఇరాన్ 2) రష్యా 3) ఇంగ్లండ్ 4) సౌదీ అరేబియా

11. అత్యంత ప్రభావితమైన అమెరికా అధ్యక్షుల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నవారు?
1) బరాక్ ఒబామా 2) డొనాల్డ్ ట్రంప్
3) జార్జి బుష్ 4) బిల్‌క్లింటన్

12. 2017లో అత్యధికంగా డెంగీ కేసులు నమోదైన రాష్ట్రం?
1) తమిళనాడు 2) తెలంగాణ



3) మధ్యప్రదేశ్ 4) కర్ణాటక

13. డిసెంబర్ 26న రెండోసారి గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన విజయ్‌రూపాని ఏ దేశంలో జన్మించారు?
1) మయన్మార్ 2) పాకిస్థాన్
3) బంగ్లాదేశ్ 4) జపాన్

14. వింటర్ ఒలింపిక్స్‌లో 85 రోబో వాలంటీర్లను ఉపయోగించనున్న దేశం?
1) జర్మనీ 2) చైనా 3) దక్షిణ కొరియా 4) జపాన్

15. 2017కు గాను గోల్డెన్ పీకాక్ అవార్డు కింది ఏ అంతర్జాతీయ విమానాశ్రయానికి లభించింది
1) రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం
2) ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం
3) ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయం
4) నేతాజీ సుభాష్‌చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయం

16. ట్రిపుల్ తలాక్ బిల్లుకు లోక్‌సభ ఏ రోజున ఆమోదం తెలిపింది?
1) డిసెంబర్ 25 2) డిసెంబర్ 26
3) డిసెంబర్ 27 4) డిసెంబర్ 28

17. 2017కు గాను అత్యధిక పారితోషికం అందుకుంటున్న సంగీత దర్శకులతో ఫోర్బ్స్ రూపొందించిన జాబితాలో అగ్రస్థానంలో ఉన్నవారు?
1) జస్టిన్ బీబర్ 2) బియాన్స్
3) డ్రేక్ 4) డిడ్డీ

18. 2017, డిసెంబర్ 25న బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా ఏ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు?
1) రాయ్‌బరేలి 2) బెనారస్
3) కోల్‌కతా 4) మైసూర్

19. 2018, జనవరి 1న ప్రభుత్వ దవాఖానలో జన్మించిన తొలి బిడ్డకు డిగ్రీ వరకు ఉచిత విద్యను అందించే 'అదృష్ట సరస్వతి' కార్యక్రమం ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్నది?
1) తెలంగాణ 2) మధ్యప్రదేశ్
3) హిమాచల్‌ప్రదేశ్ 4) కర్ణాటక

20. జాతీయ పారా స్పోర్ట్స్ ఫౌండేషన్ (పీఎస్ఎఫ్) అధ్యక్షుడిగా నియమితులైనవారు?
1) మురళీకాంత్ పటేకర్ 2) ప్రదీప్ రాజ్
3) సీకే కౌశల్ 4) డీ సర్వేష్‌కుమార్ తివారీ

21. డిసెంబర్ 27న హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా జైరాం ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆ రాష్ట్రంలో బీజేపీ గెలిచిన ఎమ్మెల్యే స్థానాల సంఖ్య?
1) 45 2) 46 3) 47 4) 44

22. మేఘాలయా రాష్ట్రంలో అసెంబ్లీ స్థానాల సంఖ్య?
1) 34 2) 40 3) 67 4) 60

23. దేశంలో తొలిసారి ఏ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో 'నోటా'ను ప్రవేశపెట్టారు?
1) మధ్యప్రదేశ్ 2) సిక్కిం
3) ఛత్తీస్‌గఢ్ 4) తమిళనాడు

24. రాష్ట్ర ప్రభుత్వం 'జైపూర్ పవర్ ప్లాంట్'ను ఏ జిల్లాలో నిర్మించనున్నది?
1) ఆదిలాబాద్ 2) నిజామాబాద్
3) కరీంనగర్ 4) సిద్దిపేట

25. 2018, జనవరి 1 నుంచి గురుకుల పాఠశాలల్లో 15 వస్తువులను పంపిణీ చేయనున్నారు. ఈ వస్తువుల కోసం ఎంత వెచ్చించనున్నారు?
1) 250 2) 260 3) 270 4) 290

26. కింది వారిలో 'హిట్ రిఫ్రెష్' పుస్తకంతో సంబంధం ఉన్న వ్యక్తి?
1) బిల్‌గేట్స్ 2) టిమ్ కుక్
3) సత్యనాదేళ్ల 4) అనిల్ అంబాని

27. సూర్యుడి పై వాతావరణ అధ్యయనం కోసం ఆదిత్య-1 ఉపగ్రహాన్ని ఏ దేశం ప్రయోగించనున్నది?
1) జపాన్ 2) దక్షిణకొరియా
3) భారత్ 4) జర్మనీ

28. ఏ రాకెట్ సహాయంతో ఇస్రో ఒకేసారి 103 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించింది?
1) పీఎస్ఎల్వీ సీ-37 2) పీఎస్ఎల్వీ సీ-38
3) పీఎస్ఎల్వీ సీ-39 4) పీఎస్ఎల్వీ సీ-39

29. జింబాబ్వే అధ్యక్షుడిగా రాబర్ట్ ముగాబే ఎన్నేండ్లపాటు పనిచేశారు?
1) 36 2) 37 3) 38 4) 39

30. భారత్ ఇప్పటి వరకు ఎన్ని విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించింది?
1) 208 2) 209 3) 207 4) 206

31. ప్రపంచ పారా స్విమ్మింగ్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణపతకం సాధించిన భారత్‌కు చెందిన తొలి ప్లేయర్?
1) సౌరభ్ సంగ్వేకర్ 2) కాంచనమాల పాండే
3) సందీప్ సెజ్వాల్ 4) శ్రీహరి నటరాజ్

32. 2017, నవంబర్ 8 నుంచి 14 వరకు ఎన్నో అంతర్జాతీయ బాలల చలచిత్రోత్సవాలు హైదరాబాద్‌లో జరిగాయి?
1) 20 2) 19 3) 18 4) 21

33. 2017, నవంబర్ 20 నుంచి 28 వరకు ఎన్నో అంతర్జాతీయ చలనచిత్ర వేడుకలు గోవా రాజధాని పనాజీలో నిర్వహించారు?
1) 47 2) 48 3) 49 4) 46

34. కింది వాటిలో 2017లో ప్రియాంక చోప్రా అందుకున్న అవార్డు?
1) మదర్ థెరిస్సా 2) ఎంఎస్ స్వామినాథన్
3) దీన్ దయాళ్ యోజన అవార్డు
4) యునిసెఫ్ అవార్డు

35. కింది వాటిలో చెన్నై నగరంతో సంబంధం ఉన్న అంశం ?
1) ఎముకల బ్యాంకు ప్రధాన కార్యాలయం
2) మూత్ర బ్యాంకు ప్రధాన కార్యాలయం
3) చర్మ బ్యాంకు ప్రధాన కార్యాలయం 4) పైవన్నీ

36. దేశంలో తొలి సిమెంట్ కర్మాగారాన్ని 1905లో ఏ నగరంలో నిర్మించారు?
1) మైసూరు 2) ముంబై 3) చెన్నై 4) రాంచీ

37. కింది వాటిలో సరికాని దానిని గుర్తించండి?
1) హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్- ఆచార్య దేవ్‌వ్రత్
2) మణిపూర్ గవర్నర్- నజ్మాహెప్తుల్లా
3) తమిళనాడు- బన్వర్‌లాల్ పురోహిత్
4) జమ్ముకశ్మీర్- ఓం ప్రకాశ్ కోహ్లీ



38. ఇప్పటి వరకు ఎంత మంది మహిళలు ముఖ్యమంత్రులుగా పనిచేశారు?
1) 14 2) 15 3) 16 4) 17

39. కింది ఏ రాష్ట్రంలో ఇప్పటి వరకు ముఖ్యమంత్రిగా మహిళ పనిచేయలేదు?
1) ఒడిశా 2) మధ్యప్రదేశ్
3) బీహార్ 4) తమిళనాడు

40. 2జీ స్పెక్ట్రమ్ కుంభకోణం కేసులో ఎంపీ కనిమొళి, కేంద్ర మాజీ మంత్రి ఏ రాజాను నిర్దోషులుగా ప్రకటించిన కోర్టు?
1) పాటియాల 2) మద్రాస్
3) ఢిల్లీ 4) పాట్నా

41. కింది వాటిలో ఆదర్శ సొసైటీ కుంభకోణం ఏ రాష్ట్రానికి సంబంధించినది?
1) మహారాష్ట్ర 2) తెలంగాణ
3) ఆంధ్రప్రదేశ్ 4) ఒడిశా

42. తమిళనాడు రాష్ట్రం ఆర్కేనగర్ ఉపఎన్నికల్లో దినకరణ్ ఏ గుర్తుపై విజయం సాధించాడు?
1) ఈల 2) టోపీ 3) ఫ్యాన్ 4) సైకిల్

43. భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సోనియాగాంధీ ఎన్నేండ్లపాటు పనిచేశారు?
1) 18 2) 19 3) 20 4) 21

44. ఏ రోజున భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాహుల్‌గాంధీ బాధ్యతలు స్వీకరించారు?
1) డిసెంబర్ 19 2) డిసెంబర్ 20
3) డిసెంబర్ 16 4) డిసెంబర్ 21

సమాధానాలు

1-4	2-1	3-3	4-2	5-2	6-1
7-1	8-4	9-3	10-4	11-1	12-1
13-1	14-3	15-2	16-4	17-4	18-1
19-4	20-4	21-4	22-4	23-3	24-1
25-4	26-3	27-3	28-1	29-2	30-2
31-2	32-1	33-2	34-1	35-4	36-3
37-4	38-3	39-1	40-1	41-1	42-2
43-2	44-3	45-1	46-1	47-2	48-2
49-1	50-1.				

తుప్పు పడుతున్న ప్రభుత్వ వాహనాలు

పట్టించుకోని అధికారులు

తాండూరు రూరల్: ప్రభుత్వ వాహనాలు తుప్పు పడుతున్నాయి... సంవత్సరాల తరబడి అధికారులకు సేవలందించిన వాహనాల గురించి అధికారులు పట్టించుకోవడం మానేశారు. తాండూరు డివిజన్‌లో తహసీల్దార్, వ్యవసాయ సహాయ సంచాలకుల, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వాహనాలన్నీ తుప్పుపడుతున్నాయి. ఆయా శాఖల్లో పని చేసే డ్రైవర్లు పదవీ విమరణ చేయడంతో ఉన్న వాహనాలన్నీ కండోమైనట్లు అధికారులు ఉన్నతాధికారులకు నివేదిక పంపించారు. దాంతో ఉన్న వాహనాలు శిథిలావస్థకు చేరాయి. సబ్‌డివిజన్ పరిధిలో జరిగే పనులను పర్యవేక్షించేందుకు ప్రభుత్వం ఈ వాహనాలను కేటాయించింది. ప్రస్తుతం ఆ స్థాయి అధికారులు సొంత వాహనాల్లో అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్నారు. తాండూరు తహసీల్దార్, వ్యవసాయ శాఖలకు చెందిన డ్రైవర్లు పదవీ విమరణ పొందారు. తహసీల్దార్ జీపు షెడ్‌లో ఉండగా, వ్యవసాయ శాఖ జీపు ఎండకు ఎండుతూ, వానకు నానుతోంది. లక్షల విలువ చేసే వాహనాలు మరమ్మతు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవడంలేదని ఆయా శాఖల అధికారులు అంటున్నారు. కొంత మంది అధికారులు పనుల పర్యవేక్షణకు సొంత వాహనాల్లో వెళుతుండగా, మరి కొంత మంది వాహనాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న వాటికి మరమ్మత్తు చేయిస్తే బాగుంటుందని పలువురు అధికారులు అంటున్నారు. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని అధికారులు అంటున్నారు. పాడైపోయిన వాహనాలను వేలం వేస్తారా? శిథిలావస్థకు చేరుకున్న వాహనాలను ఏమీ చేస్తారనేది సమస్యగా మారింది.


తుప్పపడుతున్న వ్యవసాయ శాఖ జీపు

ప్రశాంత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి

- మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు
- విలేకర్ల సమావేశంలో తాండూరు డీఎస్పీ రామచంద్రుడు


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ రామచంద్రుడు

తాండూరు టౌన్: ప్రశాంత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని తాండూరు డీఎస్పీ రామచంద్రుడు సూచించారు.

శనివారం తాండూరు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో తాండూరు పట్టణ ఎస్సై సురేందర్‌రెడ్డి, వెంకటేశ్‌తో కలిసి డీఎస్పీ రామచంద్రుడు మాట్లాడుతూ ఆంగ్ల సంవత్సరాది నూతన సంవత్సర వేడుకల్లో డీజేలకు అనుమతులు లేవని అన్నారు. కాదు కూడదని ఎవరైన చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామన్నారు. తాండూరులో ప్రశాంతమైన వాతావరణం కోసం పలు చోట్ల పికెటింగ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అర్ధరాత్రి సమయంలో బాణాసంచలు, ఎక్కువగా శబ్దంవచ్చే టపాసులు పేల్చరాదని సూచించారు.

యువతీయువకులు చెడుపోకడలకు పోకుండా క్రమశిక్షణతో భవిష్యత్ తరాలకు మంచి మార్గ నిర్దేశకులుగా ఉండాలన్నారు.

బ్యాంకు రుణాలు ఇప్పించండి

తాండూరు రూరల్: రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. తాండూరు మండలం కరణ్‌కోట ఎస్‌బీహెచ్ పరిధిలోని పలు గ్రామాల రైతులకు ఇప్పటి వరకు పంట రుణాలు అందలేదు. నిత్యం బ్యాంకు చుట్టూ తిరుగుతున్నా, రైతుల గురించి అధికారులు పట్టించుకోవడంలేదని కరణ్‌కోట గ్రామానికి చెందిన పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఎస్‌బీహెచ్ పరిధిలో ఓగిపూర్, కరణ్‌కోట, బెల్కటూర్, చంద్రవంచ, చిట్టిఘనాపూర్‌తోపాటు పలు గ్రామాలు ఉన్నాయి. గత నెల రోజులుగా బ్యాంకు చుట్టూ తిరుగున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శలు వస్తున్నాయి. అధికారులు స్పందించి రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

తాండూరు రూరల్: తాండూరు సబ్‌డివిజన్‌లోని అంగన్‌వాడీ పోస్టులకు ఆ శాఖ అధికారులు దరఖాస్తులు ఆహ్వానించారు. అంగన్‌వాడీ టీచరు మూడు పోస్టులు, మినీ అంగన్‌వాడీ ఒకటి ,ఆయా పోస్టులు 11లకు దరఖాస్తులు ఆహ్వానించారు. బషీరాబాద్ మండలంలోని కొర్విచెడ్, యాలాల మండలంలోని పగిడిపల్లి, జుంటుపల్లి 2, మినీ అంగన్‌వాడీ సంగసాగర్‌లో ఖాళీగా ఉంది. అంగన్‌వాడీ ఆయాలు కొర్విచెడ్, కొర్విచెడ్‌గని, కంసాన్‌పల్లి 2, మల్కాపూర్, నంద్యానాయక్‌తండా, కిష్టాపూర్, జి.ఎం.తండా, మంతన్‌గౌడ్, పేర్కంపల్లితండా, రఘూవాపూర్‌లు ఖాళీగా ఉన్నాయి.

ఏబీవీపీ ఆధ్వర్యంలో యువజన ఉత్సవాలు

తాండూరు టౌన్: స్వామి వివేకనంద జయంతి (జనవరి 12)ను పురస్కరించుకొని ఏబీవీపీ ఆధ్వర్యంలో జనవరి 5 నుంచి 7వ తేదీ వరకు తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో యువజన ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఏబీవీపీ తాండూరు పట్టణ అధ్యక్షుడు సీహెచ్ నరహరిరెడ్డి, నగర కార్యదర్శి నందీశ్వర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యువతలో ఉత్సాహం పెంచేందుకు అథ్లెటిక్స్, వాలీబాల్‌తో పాటు పాఠశాల, కళాశాల విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడా పోటీల్లో పాల్గొనే ముందుగా పేర్లను నమోదు చేసుకోవాలని, వివరాలకు 8886917904, 8919704582కు ఫోన్ చేయాలని కోరారు.

ఆలయాల అభివృద్ధికి కృషి: సర్పంచ్ చంద్రశేఖర్

బషీరాబాద్: రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డిల సహకారంతో గ్రామంలో ఉన్న ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామని మైల్వార్ సర్పంచ్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం గ్రామంలోని మల్లన్న దేవాలయం వద్ద ఎంపీటీసీ ఖాలీద్‌తో కలిసి కొత్త బోరుబావి కోసం డ్రిల్లింగ్ మిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం కొరకు ఎంపీపీ నిధులతో బోరుబావిని వేయించడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఆలయాల అభివృద్ధికి విశేష కృషి చేస్తుందన్నారు. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తు భక్తుల మన్ననలు పొందుతుందని పేర్కొన్నారు. మానసిక ప్రశాంతత ఒక్క దేవాలయాల్లోనే దొరుకుతుందని, అందుకు తగ్గట్లు ఆలయాల అభివృద్ధికి తెలంగాణ సర్కార్ సిద్ధమయిందన్నారు. ఎంపీటీసీ ఖాలీద్ మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆలయాల అభివృద్ధితోనే గ్రామాల్లో ప్రశాంత వాతావరణం వస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.


డ్రిల్లింగ్ మిషన్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ

ఘనంగా చంద్రవంచ దర్గా జాతర ఉత్సవాలు

తాండూరు రూరల్: తాండూరు మండలంలోని చంద్రవంచ దర్గా ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఉత్సవాలను చంద్రవంచకు చెందిన నిర్వహకుడు సుదర్శన్‌రెడ్డి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాటు చేశారు. దర్గాకు పూల శేర్వాని వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర ఉత్సవాలను తిలకించేందుకు ఓగిపూర్, కరణ్‌కోట, మల్కాపూర్, మిట్టబాసుపల్లి, కోటబాసుపల్లి, మిట్టబాసుపల్లి, బెల్కటూర్, చంద్రవంచ, చిట్టిఘనాపూర్‌తోపాటు నియోజకర్గంలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేశారు. శుక్రవారం, శనివారం నాడు జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ జాతరలో శివనాగప్ప,సర్వేశ్వర్‌రావు, ఉమాశంకర్, రాములు తదితరులు ఉన్నారు.


దర్గాలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

డిప్యూటేషన్‌పై వెళ్లిన సూపరింటెండెంట్


ఉమాదేవి

బషీరాబాద్: మండల పరిషత్ కార్యాలయంలో సూపరిండెంటెంట్‌గా పని చేస్తున్న ఉమాదేవి నవాబ్‌పేట్ మండలానికి డిప్యూటేషన్‌పై వెళ్లినట్లు శనివారం మండల పరిషత్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు చెప్పారు. గత కొని రోజులుగా ఎంపీడీవో పోస్టు ఖాలీగా ఉండడంతో ఉమాదేవికి వారం రోజుల క్రితం ఇన్‌చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు అప్పచెప్పిన విషయం తెలిసిందే, అయితే ఆమె డిప్యూటేషన్‌పై వెళ్లడంతో యాలాల ఎంపీడీవోకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పచెప్పినట్లు ఆయన తెలిపారు. సూపరింటెండెంట్ వెళ్లిపోవడంతో మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్‌లు ఇద్దరే మిగిలినట్లయింది.

సబ్ ప్లాన్ నిధులు ఎస్సీలకే కేటాయించాలి

–మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కృష్ణకుమార్


నూతన కమిటీకి నియామక పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

పెద్దేముల్: ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీల అభివృద్ధికే కేటాయించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బ్యాగరి కృష్ణకుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రం పెద్దేముల్‌లో మాల మహానాడు ఆధ్వర్యంలో మాలల చైతన్య ఐక్యవేదిక ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణకుమార్ మాట్లాడుతూ మాలలను ఐక్యపరిచేందుకు గ్రామగ్రామాన కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అయితే ఇప్పటికీ పలు గ్రామాల్లో దళితులు స్వేచ్ఛగా ఆలయ ప్రవేశం చేసే పరిస్థితులు లేవని తాము గుర్తించామన్నారు. ఎస్సీలపై దాడులకు పాల్పడేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని కోరారు. మాలలంతా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

గ్రామ కమిటీ ఎన్నిక...

మాల మహానాడు పెద్దేముల్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బ్యాగరి వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా బ్యాగరి మల్లేశం, సలహాదారులుగా బ్యాగరి నర్సింహులు, బ్యాగరి మాణిక్యప్ప, బ్యాగరి మల్లయ్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బ్యాగరి వెంకటయ్య, మండల అధ్యక్షుడు బక్కని రమాకాంత్, జిల్లా కోశాధికారి జి.నర్సింహులు, కార్యకర్తలు అంజిలయ్య, లక్ష్మయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

విద్యార్థి వికాసానికి క్రీడలు: డీఎస్పీ రామచంద్రుడు



బాలికలకు బహుమతులు అందజేస్తున్న డీఎస్పీ రామచంద్రుడు

తాండూరు టౌన్: విద్యార్థి వికాసానికి క్రీడలు దోహదపడుతాయని తాండూరు డీఎస్పీ రామచంద్రుడు అన్నారు. శ్రీకృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన స్పోర్ట్స్‌మీట్ శనివారం అట్టహాసంగా ముగిశాయి. ముగింపు వేడుకల్లో ముఖ్య అథితిగా పాల్గొన్న డీఎస్పీ రామచంద్రుడు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీడలతో విద్యార్థులకు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం వస్తుందన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాల నిర్వాహకులు నాగారం నర్సింహులు, వెంకటేశం, ప్రశాంత్, సతీశ్, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శిక్షపడుతుందేమోనని మనస్తాపంతో డీలర్ ఆత్మహత్య

పరామర్శించిన నాయకులు

కులకచర్ల: తన వదిన మరణానికి కారణమైనారన్న కేసులో ఉన్న వ్యక్తి కేసు తుది తీర్పుకు రావడంతో తనకు శిక్ష పడుతుందేమోనని భయాందోళనకు గురై రేషన్ డీలర్ క్రిమి సంహారక మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కులకచర్ల మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన పటేల్ చెరువు తండాలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై చంద్రకాంత్ తెలిపిన వివరాల ప్రకారం మంచికుంట తండాకు చెందిన సేవ్య(50) 10 సంవత్సరాలుగా తండాలో రేషన్ డీలర్‌గా పనిచేస్తున్నాడు. 2013లో భార్యతుడు అన్న భార్య మృతికి కారణమని సేవ్య అతని భార్య కొర్రలక్ష్మి పై కేసునమోదు చేశారు. కోర్టు తీర్పు తుదిదశకు చేరుకోవడంతో గత కొన్ని రోజుల నుండి తమకు శిక్ష పడుతుందని తన భర్త భయపడేవాడని భార్య లక్ష్మి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. శనివారం ఉదయం భార్యా పిల్లలు పొలానికి వెళ్లడంతో ఒంటరిగా ఉన్న సేవ్య తనకు శిక్ష తప్పదేమోనని భావించి ఇంట్లో ఉన్న క్రిమి సంహారక మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. వరుసకు కొడుకు అయిన పాండు చూసి భార్యకు సమాచారం అందించారని ఇంటికి వెళ్లి చూసే సరికి పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడని, దీనికి కారణం భయంతో పాటు ఆర్థిక స్థోమత సరిగ్గా లేక పోవడమేనని పోలీసులకు భార్య ఫిర్యాదు చేసింది. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై చంద్రకాంత్ తెలిపారు. క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సేవ్య కుటుంబాన్ని టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు మహేశ్‌రెడ్డి, కులకచర్ల మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ పీరంపల్లి రాజు, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, కులకచర్ల ఎంపీటీసీ మాలె కృష్ణగౌడ్, నాయకులు సారా శ్రీనివాస్‌లు పరామర్శించారు. ఆర్థిక ఇబ్బందులున్న సేవ్య కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందే విధంగా చూస్తామని అన్నారు.



ఆత్మహత్య చేసుకున్న సేవ్య మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు

ఒంటికి నిప్పంటించుకొని వ్యక్తి ఆత్మహత్య

పరిగి రూరల్ : అప్పుల బాధతో ఓ వ్యక్తి ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన పరిగి మండల పరిధిలోని గడిసింగాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ క్రిష్ణ అందించిన వివరాల ప్రకారం గడిసింగాపూర్ గ్రామానికి చెందిన గోధుమగూడ నారాయణ పంటల సాగుకు సంబంధించి బోర్లు వేయించడానికి తన తల్లి పేరిట పంట రుణం 50వేల రూపాయలు, మహిళా సంఘంలో 30వేల రూపాయలు, భార్య పేరిట 20వేల రూపాయలు, ఇతరుల వద్ద 2లక్షల రూపాయలు అప్పులు చేశాడు. బోర్లు వేయించగా వాటిలో నీరు రాలేదు. వర్షాలు సరిగ్గా కురవకపోవడంతో పంటలు దిగుబడి రాలేదు. చేసిన అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తి చెందిన నారాయణ శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. దీంతో అక్కడికక్కడే నారాయణ మృతిచెందాడు. మృతుడికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. భార్య లక్ష్మీమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణ తెలిపారు.

వరకట్న వేధింపుల కేసులో ఒకరికి జైలు

బంట్వారం : వరకట్న వేధింపులతో భార్య మృతి చెందిన సంఘటనలో భర్తకు వికారాబాద్ కోర్టు జైలు శిక్షను విధించినట్లు ఎస్ఐ శేఖర్‌గౌడ్ శనివారం తెలిపారు. మండల పరిధిలోని బొపునారం గ్రామానికి చెందిన మమత, యాలాల్ మండలం దేవనూర్‌కు చెందిన యెల్లప్పకు వివాహం చేశారు. అయితే అదనపు కట్నం తేవాలంటూ భర్త వేధింపులకు గురిచేయడంతో మమత మే 2012లో ఆత్మ హత్య చేసుకుంది. ఈమే మృతిపై తండ్రి ఫిర్యాదు మేరకు బంట్వారం పోలీసులు అప్పట్లో కేసు నమోదు చేశారు. శనివారం వికారాబాద్ కోర్టులో కేసు విచారించిన అదనపు జిల్లా జడ్జి కోళ్ల రంగారావు నిందితుడికి 7 ఏండ్ల జైలు శిక్ష విధించినట్లు ఆయన చెప్పారు.

జనవరి 1 నూతన సంవత్సరం కాదు

తాండూరు టౌన్: జనవరి 1 నూతన సంవత్సరం కాదని భారతీయ సంస్కృతి ప్రకారం ఉగాది నూతన సంవత్సరం అని విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రజలు ఆంగ్ల సంవత్సర వేడుకలను జరుపుకోరాదని, ఉగాది పండుగనే నూతన సంవత్సరంగా జరుపుకోవాలని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రభుత్వం 43 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వడంపై హర్షం

మర్పల్లి : గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయులకు 43 శాతం ఫిట్‌మెంట్ బెన్ఫిట్ ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని వికారాబాద్ జిల్లా తెలంగాణ టీచర్స్ యూనియన్ ప్రధానన కార్యదర్శి జగదీశ్వర్ అన్నారు. శనివారం తెలంగాణ టీచర్స్ యూనియన్ సంఘం సభ్యులతో కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయుడు నర్సింహులు, గౌరిశంకర్, మర్పల్లి, మోమిన్‌పేట మండలాల ప్రధాన కార్యదర్శులు జనార్ధన్, విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు వెంకటయ్య, సుధాకర్‌రెడ్డి, శారద, పద్మజ, వీరేశం, రమేష్, హరికృష్ణ, కలీల్, కృష్ణయ్య పాల్గొన్నారు.

చంద్రవంచ దర్గాను సందర్శించిన మంత్రి

తాండూరు రూరల్: తాండూరు మండలంలోని చంద్రవంచ దర్గాను రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పి.మహేందర్‌రెడ్డి శనివారం రాత్రి సందర్శించారు. దర్గాలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి వెంట ఎంపీపీ కోస్గి లక్ష్మమ్మ, వైస్ఎంపీపీ శేఖర్, టీఆర్ఎస్ నాయకులు వడ్డె శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఉద్దండాపూర్‌లో కంది పంట దగ్ధం

తాండూరు రూరల్: తాండూరు మండలంలోని ఉద్దండాపూర్ గ్రామంలో కంది పంట శనివారం సాయంత్రం అగ్నికి ఆహుతైంది. గ్రామానికి చెందిన హరిజన్ సాయప్ప నాలుగు ఎకరాల పొలంలో కంది పంట కోసి, కళ్లంలో వేస్తుండగా, అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. మంటల్లో పూర్తిగా పంట కాలిపోయిందని బాధితుడు తెలిపారు. వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక శాఖ అధికారులు వచ్చే సరికి పంట పూర్తిగా కాలి బూడిదైపోయిందని సర్పంచ్ శివరాజ్ తెలిపారు. సుమారు లక్షల రూపాయల పంట నష్టం జరిగి ఉంటుందని అంచనా. బాధితున్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ కోరారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

తాండూరు టౌన్: విద్యార్థులు క్రీడల్లో రాణించాలని శ్రీసరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాల తాండూరు అధ్యక్షుడు రమేశ్‌చంద్రపండిత్, కార్యదర్శి జొన్నల బస్వరాజ్ అన్నారు. సంభాగ్ స్థాయి క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శనివారం పాఠశాలలో బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఆచార్యమాతాజీలు, విద్యార్థులు ఉన్నారు.



బహుమతులు అందజేస్తున్న రమేశ్‌చంద్రపండిత్, జొన్నల బస్వరాజ్

ఆంగ్ల సంవత్సరం సందడి

తాండూరు టౌన్: ఆంగ్ల సంవత్సరాది నూతన సంవత్సర వేడుకలను జరుపుకునేందుకు యువత ఉత్సాహం కనబరుస్తున్నది.

జీవితంలో జనవరి ఓ కొత్త పలుపుగా భావించి డిసెంబర్ 31న ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవడం కనిపించింది. ఆదివారం అర్ధరాత్రి కేకలు కటోచేసేందుకు ముం దస్తు వేసుకున్న ప్రణాళిక ప్రకారం శనివారం యువతీ యువకులు కేక్‌లను ఆర్డర్ చేయడం, ఇతర వస్తువులను కొనడంతో తాండూరులో సందడి కన్పించింది.

న్యూ ఇయర్ సందర్భంగా పట్టణంలోని గజానన బేకరీతో పాటు పలు బేకరీల్లో 2018 ప్రత్యేక కేక్‌లను తయారు చేసి ప్రత్యేక ఆఫర్లు పెట్టడంతో ప్రజల సందడి ఎక్కువ కనిపిస్తున్నది.



న్యూ ఇయర్‌కు తయారు చేసిన ప్రత్యేక కేక్‌లు

అస్వస్థతతో విద్యార్థి మృతి

కులకచర్ల: అస్వస్థతతో విద్యార్థి మృతి చెందిన సంఘటన కులకచర్ల మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో జరిగింది. మందిపాల్ గ్రామానికి చెందిన మొముల సాయికుమార్(10) స్థానిక ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. ఉన్నట్లుండి అస్వస్థకు గురై మృతి చెందినట్లు విద్యార్థి కుటుంబసభ్యులు తెలిపారు. ఆడుతూ పాడుతూ తిరిగే విద్యార్థి ఇక లేడని తెలుసుకున్న తోటి విద్యార్థులు బోరున విలపించారు. కులకచర్ల ఎంఈవో అబీబ్‌హైమద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, ఉపాధ్యాయులు మృతుని మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు.



సాయికుమార్(ఫైల్)

అమ్మాయిలను ఈవ్‌టీజింగ్ చేస్తే కేసులే: ఎస్ఐ



పోకిరీతో ఎస్ఐ సురేష్, షీ టీం పోలీసు

వికారాబాద్ టౌన్: అమ్మాయిలను ఈవ్‌టీజింగ్ చేస్తే అట్టి పోకిరీలపై కేసులు తప్పవని, కాదని మొండిగా వ్యవహరించి అమ్మాయిల వెంట పడితే తోడ్కలు తీస్తాం అని వికారాబాద్ ఎస్ఐ సురేష్ హెచ్చరించారు. కాకతీయ పాఠశాల అమ్మాయిలను ఈవ్‌టీజింగ్ చేసిన శివరాంనగర్ కాలనీకి చెందిన పోకిరీ షేక్ సల్మాన్‌పై శనివారం వికారాబాద్ పోలీసులు కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ అమ్మాయిలను ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ చేసే పోకిరీల చేష్టలను షీ టీం బృందాలు కనిపెడుతునే ఉంటాయన్నారు. మరో మారు ఈవ్‌టీజింగ్ చేస్తూ పట్టుబడితే పెద్ద కేసులు పెడుతామని ఆయన హెచ్చరించారు. పట్టణంలో అడుగడుగున సీసీ కెమెరాలు ఉన్నాయని, ఎవరు చూస్తారులే అని అమ్మాయిలను ర్యాగింగ్ చేస్తే కేసులు పెట్టక తప్పదన్నారు. పోలీస్ స్టేషన్ల వరకు వచ్చి నిండు జీవితాలను పాడు చేసుకోవద్దన్నారు. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసినటువంటి చాలా మందిపై ఇదివరకే కఠినమైన కేసులు పెట్టడం జరిగిందని తెలిపారు. షీ టీం హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌గౌడ్, సిబ్బంది భుజేందర్‌రెడ్డి, బలవంత్‌రెడ్డి, నాగమణి తదితరులు ఉన్నారు.

బాల్య వివాహాలు చేస్తే జైలే: సర్పంచ్ లక్ష్మయ్య

వికారాబాద్ రూరల్ : గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు బాలికలకు 18సంవత్సరాలు నిండేంత వరకు పెండ్లిండ్లు చేయకూడదని, ఒక వేళ చేసినా జైలు పాలు అవుతారని ధ్యాచారం గ్రామ సర్పంచ్ లక్ష్మయ్య అన్నారు. శనివారం వికారాబాద్ మండల పరిధిలోని ధ్యాచారం గ్రామంలో బాల్య వివాహాల నిరోధక కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న 6 నుండి 18 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలందరూ బడిలో ఉండాలన్నారు. ఏ ఒక్క బాల బాలికలను కూడా చదువును మధ్యలో ఆపేసి తల్లిదండ్రులు పనులకు తీసుకెళ్లకూడదన్నారు. తమ గ్రామం నుండి 8వ తరగతి చదువుకునేందుకు 21 మంది విద్యార్థులు ఇతర గ్రామాలకు వెళ్తున్నారని, వారికి ప్రభుత్వం రవాణ ఖర్చులను అందజేస్తుందన్నారు. బాల్య వివాహాలు జరిపినా, సహకరించినా చట్ట రీత్యా నేరం అవుతుందన్నారు. గ్రామంలో అధికారులు జనన, మరణాలను తప్పనిసరిగా గ్రామ పంచాయతీల్లో నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసన్నకుమార్, అంగన్‌వాడీ కార్యకర్తల యాదమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనసూయ, మండల ఎస్ఎంసీ చైర్మన్ పాండు, ఎంవీఎఫ్ ఆర్గనైజర్ ఆశలత, గ్రామస్తులు శ్రీశైలం, రాములు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గ్రామ సర్పంచ్ లక్ష్మయ్య

ఇరువర్గాల నేతలపై అట్రాసిటీ కేసు నమోదు

తాండూరు టౌన్: తాండూరు జడ్పీటీసీ రవిగౌడ్, యంగ్‌లీడర్ రాష్ట్ర అధ్యక్షుడు పైలెట్ రోహిత్‌రెడ్డితోపాటు వారి అనుచరులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినట్లు తాండూరు డీఎస్పీ రామచంద్రుడు శనివారం విలేకర్లకు తెలిపారు. 25వ తేదీ రాత్రి తాండూరు పట్టణంలోని డీఎస్పీ కార్యాలయం సమీపంలో జరిగిన గొడవలో భాగంగా తాండూరు మండలం బిజ్వార్ సర్పంచ్ సాయప్ప ఫిర్యాదు మేరకు పైలెట్ రోహిత్‌రెడ్డితో పాటు ములికృష్ణగౌడ్, విజయ్‌కుమార్‌తో పాటు మరికొందరిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.పాత తాండూరుకు చెందిన నర్సింహులు ఫిర్యాదుమేరకు తాండూరు జడ్పీటీసీ రవిగౌడ్, టీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి బోయ రాజుతోపాటు మరి కొందరిపై కూడా ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు.

ప్రతిభను ఆవిష్కరించేందుకు స్వపరిపాలన దినోత్సవం చక్కటి వేదిక

నవాబుపేట: కళాశాలల్లో, పాఠశాలల్లో ప్రతి ఏటా నిర్వహించే స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభను ఆవిష్కరించేందుకు చక్కని వేదికలుగా ఉపయోగపడతాయని ప్రిన్స్‌పాల్ కరుణాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశనుండే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సిద్దిపేట జిల్లా ములుగు కళాశాల ప్రిన్స్‌పాల్ బుచ్చిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్వయం పాలన దినోత్సవాన్ని కళాశాలలో మొదటి సారి నిర్వహించడం విశేషమన్నారు. అధ్యాపకులు సురేశ్వరస్వామి, వసంత, వెంకటయ్య, రమేష్, రవీంద్రనాయక్, ఉషారాణి, సిబ్బంది శ్రీలేఖ, తదితరులు పాల్గొన్నారు.

నయా జోష్...

- నూతన సంవత్సర వేడుకలకు సిద్ధమైన జిల్లా వాసులు
- ముస్తాబైన ప్రైవేట్ విద్యా, వ్యాపార సంస్థలు
- ఆఫర్లతో మిఠాయి షాపుల్లో, హోటళ్లు, బేకరీల్లో కొనుగోళ్ల సందడి
- అందుబాటులో రకరకాల కేకులు, వంటకాలు
- ఇతరుల స్వేచ్ఛకు భంగం కలిగించొద్దని ఎస్పీ అన్నపూర్ణ సూచన
- డీజే, మద్యం సేవించి రోడ్డెక్కితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



వికారాబాద్ కలెక్టరేట్ : కొత్త సంవత్సర వేడుకలకు జిల్లాలోని యువకులు, విద్యార్థులు సిద్ధమవుతున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆత్మీయులకు, స్నేహితులకు బహుమతులు కొనే పనిలో యువత నిమగ్నమాయ్యారు. అదేవిధంగా మిఠాయి దుకాణాలు, బేకరీల్లో న్యూ ఇయర్ పలు రకాల కేక్‌లను నిర్వాహకులు తయారీ చేసి విక్రయానికి సిద్ధంగా ఉంచారు. 31 రాత్రికి ఎంజాయ్ చేసేందుకు సిద్ధమయ్యారు. వ్యాపారులు న్యూ ఇయర్ సందర్భంగా గిరాకీలు పెరుగడంతో గల్ల పెట్టెల్లో కాసుల గలగలలు వినిపిస్తున్నాయి. ప్రైవేట్ కళాశాల, పాఠశాలల్లో కూడా న్యూ ఇయర్ వేడుకల కార్యక్రమాన్ని చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. పాత సంవత్సరానికి నేడే చివరి రోజు కావడంతో నూతన సంవత్సరం వేడుకలు జరుపుకొనేందుకు అందరూ సిద్ధమవుతున్నారు. జిల్లాలోని పరిగి, తాండూరు, వికారాబాద్ నియోజకవర్గాలతో పాటు కొడంగల్ ప్రాంతాల్లో ఉన్న పలు ప్రైవేట్ విద్యా సంస్థలు, చర్చిల్లో నూతన సంవత్సరం వేడుకలు జరిపేందుకు సన్నద్ధమవుతున్నారు.

బేకరీల్లో బంపరాఫర్లు...

కొత్త సంవత్సరం వేడుకలను పురస్కరించుకుని బేకరీల యాజమానులు వినియోగదారులకు బంపరాఫర్లు పెట్టారు. రకరకాల డిజైన్లలో కేక్‌లను తయారీ చేసి విక్రయానికి సిద్ధంగా ఉంచారు. వాటిని చూస్తే నోరూరించడమే కాకుండా ఇట్టే ఆ కేక్‌ను కొని తినేయాలనిపిస్తుంది. పూల బొకే ఆకారం, టెడ్డీ బేర్ ఆకారంలో తయారీ చేసిన కేక్‌లు పలువురిని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఎప్పటి కంటే కూడా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తక్కువ ధరలకు కేక్‌లను బేకరీల నిర్వాహకులు విక్రయిస్తున్నారు. ప్రతి కేక్ వద్ద రూ.50ల వరకు తగ్గింపు ధరలకు విక్రయిస్తున్నారు.

కూల్ డ్రింక్స్ విక్రయాలపై బై వన్.. గెట్ వన్ అంటూ ఆఫర్లు పెట్టారు. దీంతో మిఠాయీ దుకాణాల వద్ద.. బేకరీల వద్ద న్యూ ఇయర్ సందడి నెలకొంది. మరి కొన్ని బేకరీల వద్ద బంపరాఫర్‌లు పెట్టి గిరాకీని ఆకట్టుకుంటున్నారు.



బేకరీలో కేక్ కొనుగోలు చేస్తున్న యువత

కేకులకు భలే గిరాకీ...



యువత వివిధ రకాల్లో డిజైన్లలో ముదస్తుగా అడిగి అడర్లు ఇచ్చి తయారీ చేయించుకుంటున్నారు. ఎప్పుడు లేని విధంగా కేకులకు డిసెంబర్ 31 వేడుకలకు అధికంగా కొనుగోలు చేసి తీసుకెళ్తుంటారు. యువత మాత్రమే కాకుండా ఇండ్లలో సైతం కేకులను కట్ చేసి కుటుంబ సభ్యులంత కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆనందోత్సవంతో వేడుకలు జరుపుకుంటారు. కూల్ కేక్ కి.లో రూ.400, మామూలు కేక్‌కు కి.లో రూ.250, మరి కొన్ని కేకులు ప్రత్యేకంగా తయారీ చేసి చిన్నవి రూ.100లు, పెద్దవి రూ.200లకు విక్రయిస్తున్నాం. ఇక్కడ బంపర్ డ్రా కూడా పెట్టడం జరిగింది. ఇందులో గెలుపొందిన వారికి రేంజర్ సైకిళ్లు ఇవ్వడం జరుగుతుంది.

– హరీశ్, మెట్రో బేకరీ నిర్వాహకుడు, వికారాబాద్

శాంతియుతంగా వేడుకలు జరుపుకోవాలి...



నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొనే వారు ఇతరుల స్వేచ్ఛకు, సంతోషానికి భంగం కలిగించకూడదు. వికారాబాద్ ప్రాంతంలోని ప్రత్యేకతలు ఇతర ప్రాంతాలకు తెలియజేసేలా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి. జిల్లా కేంద్రంలో ఎంతో ప్రసిద్ధి చెందిన అనంతగిరి పర్యాటక కేంద్రం ఉంది. సుదూర ప్రాంతాల నుంచి పర్యాటకులు హరితా రిసార్టుకు వస్తుంటారు. 31వ రోజు వచ్చిన పర్యాటకులు ఈ ప్రాంతంలో కూడా ఇంత గొప్పగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకొంటారా.. అనే విధంగా గొప్పగా జరుపుకోవాలి. కానీ హద్దులు దాటరాదు. రాత్రి 12 గంటలు దాటాకా అతివేగంతో బైక్‌లు నడుపటం వంటి చేయరాదు. ఇతరులకు ఇబ్బంది కలిగించేలా పెద్ద సౌండ్ బాక్స్‌లు వంటివి ఏర్పాటు చేయరాదు. ముఖ్యంగా మద్యం సేవించి బైక్‌లు నడుపవద్దు.

– అన్నపూర్ణ, ఎస్పీ

వ్యవసాయానికి ఢోకా లేదు

- వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ సరఫరా
- శుక్రవారం అర్ధరాత్రి నుంచే అమలు
- సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ కన్నా రెండు రోజులు ముందే సరఫరా
- సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు
- అన్నదాతకు అండగా తెలంగాణ సర్కార్
- మూడు మండలాల్లో 5225 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు
- సర్వీస్ చార్జి రోజుకు రూపాయి మాత్రమే
- భూగర్భ జలాలు వృథా చేయవద్దంటున్న అధికారులు

పెద్దేముల్ : సీఎం కేసీఆర్ మాటల మనిషి కాదు...చేతల మనిషి అని నిరూపించుకున్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 24 గంటలు విద్యుత్ సరఫరా చేశారు. అందుకోసం విద్యుత్‌శాఖ అధికారులు రెండు రోజుల ముందే విద్యుత్ సరఫరా చేసి సమస్యలను వెంటవెంటనే పరిష్కరిస్తున్నారు. అన్నదాతకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అవాంతరాలు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. అన్నదాతలు ఇకనుంచి పంట పొలానికి నీరు పారించేందుకు అర్ధరాత్రి, అపరాత్రి సమయాల్లో పొలాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. కరెంటు లేక పంటలు ఎండిపోతాయాని, నష్టాలబారిన పడుతామని భయపడాల్సిన పరిస్థితులు అంతకన్నా ఉండవు. నిశ్చింతగా ఉదయం పూట పొలానికి వెళ్లి వ్యవసాయ పనులు ముగించుకుని సాయంత్రానికి ఇల్లు చేరవచ్చు. భార్యాపిల్లలతో కలిసి రాత్రిపూట ఎదపై చేయి వేసుకుని కంటి నిండా నిద్రపోవచ్చు. అందుకోసం ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం అన్నదాతలను ఆనందంలో ముంచెత్తుతున్నది. పెద్దేముల్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో పెద్దేముల్, కోట్‌పల్లి, బంట్వారం మండలాలు ఉన్నాయి. ఈ మూడు మండలాలకు ఒకరే ఏఈ పని చేస్తున్నారు. ఏఈ పరిధిలో పెద్దేముల్, మంబాపూర్, కోట్‌పల్లి, బార్వాద్, బంట్వారం, తుర్మామిడి, తట్టేపల్లి, ఇందూర్ సబ్ స్టేషన్లు ఉన్నాయి. వీటి పరిధిలో మొత్తంగా 24 ఫీడర్లు ఉండగా అందులో 19 ఫీడర్లు వ్యవసాయానికి విద్యుత్ సరఫరాకు సంబంధించినవే. ఇందూర్ సబ్‌స్టేషన్ పరిధిలో ఆత్కూర్, గొట్లపల్లి ఫీడర్లు, పెద్దేముల్ సబ్‌స్టేషన్ పరిధిలో ఇందోల్, కందనెల్లి, జనగాం, మంబాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో రుక్మాపూర్, రేగొండి, దుగ్గాపూర్, కోట్‌పల్లి సబ్‌స్టేషన్ పరిధిలో అన్నాసాగర్, రాంపూర్, ఎన్నారం, బార్వాద్ సబ్‌స్టేషన్ పరిధిలో బార్వాద్, కరీంపూర్, బంట్వారం సబ్‌స్టేషన్ పరిధిలో బంట్వారం, రొంపల్లి, యాచారం, తట్టేపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో తట్టేపల్లి, అడ్కిచర్ల, తుర్మామిడి సబ్‌స్టేషన్ పరిధిలో బంట్వారం, తట్టేపల్లి, తుర్మామిడి ఫీడర్లు ఉన్నాయి. అంతుగాండా ఈ మూడు మండలాల పరిధిలో 5225 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి.

భూ గర్భ జలాలు వృథా చేయవద్దు...



వ్యవసాయ రంగానికి 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఈ సందర్భంగా రైతులు తమ పొలాల వద్ద ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ స్టార్లర్లను తొలగించాలి. అందుకోసం ప్రత్యేక డ్రైవ్ కూడా నిర్వహిస్తాం. భూగర్భ జలాలు వృథా కానివ్వరాదు. అక్రమంగా తీసుకున్న కనెక్షన్లను కూడా సక్రమం చేసుకోవాలి. అందుకోసం రూ.4950లను టీఎస్ఎస్‌పీడీసీఎల్–తాండూరు లేదా డీఈఈ ఆపరేటర్–తాండూరు పేరున డీడీ తీసి అందజేయాలి. ప్రతీ మూడు డీడీలకు ఒక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, రెండు స్తంభాలు, ఇతర సామగ్రి అందజేస్తాం. రైతులు సర్వీస్ చార్జితో పాటే ఇంటి బిల్లులు కూడా సకాలంలో చెల్లించి మరిన్ని మెరుగైన సేవలు పొందాలి.

– నాగశేఖర్‌రెడ్డి, ఏఈ

రైతులను ఆగమాగం చేసిన గత ప్రభుత్వాలు...

గత ప్రభుత్వాలు విడతల వారీగా వ్యవసాయ రంగానికి విద్యుత్‌ను సరఫరా చేసి అన్నదాతలను ఆగమాగం చేశాయి. పగటి పూట 3 గంటలు, రాత్రి పూట 3 గంటలు విద్యుత్ సరఫరా చేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నీరు పారిన పొలం మళ్లీ మళ్లీ పారించాల్సి వచ్చేది. అంతేగాకుండా నీరందక పంటలు ఎండిపోయి రైతులు నష్టాల పాలయ్యారు. ప్రత్యేకరాష్ట్రం సాధించుకున్న తర్వాత రైతులను ఆదుకునేందుకు సీఎం పలు చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగానే రైతులకు పగటిపూట తొమ్మిది గంటలు విద్యుత్ సరఫరా చేసేందుకు నిర్ణయించారు. ఆ తర్వాత వ్యవసాయ రంగానికి 24 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని నిర్ణయించారు. అందుకోసం అధికారులు తాండూరు రాజీవ్ గృహకల్ప సమీపంలోని 220 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి కందనెల్లి తండా, గాజీపూర్, బుద్దారం మీదుగా పెద్దేముల్ 33కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటు చేశారు.

సర్వీస్ చార్జి రోజుకు రూపాయి మాత్రమే...

వ్యవసాయ రంగానికి 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్ద సర్వీస్ చార్జి రోజుకు ఒక్క రూపా యి మాత్రమే తీసుకుంటోంది. విద్యుత్ వినియోగంపొందే రైతులు నెలకు రూ.30 చెల్లిస్తే సరిపోతుంది. అయితే 2004 నుంచి పెద్దేముల్, కోట్‌పల్లి, బంట్వారం మండలాలకు చెందిన చాలా మంది రైతులు సర్వీస్ చార్జి చెల్లించడం లేదు. దీంతో ఇప్పటిదాకా సర్వీస్ చార్జి బకాయి రూ.1.32 కోట్లకు చేరింది. రైతు లు ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు సర్వీస్ చార్జి చెల్లిస్తే ఇంత భారం ఉండేది కాదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా ఇప్పటికైనా పాత బకాయిలు చెల్లించి మెరుగైన సేవలు పొందాలని అధికారులు రైతులను కోరుతున్నారు.


యాసంగి పంటకు ఇలా నీటి సరఫరా (ఫైల్)

- గ్రామీణ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న బీఐఆర్ఈడీ
- ప్రతి ఏటా రూ.2 కోట్లు వెచ్చించి వివిధ నైపుణ్య శిక్షణ తరగతులు
- తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలతోపాటు 6 బ్యాంకుల సహకారంతో శిక్షణా కార్యక్రమాలకు నిధులు


మహిళలకు కుట్టు మిషన్లను అందజేస్తున్న ఎస్పీ అన్నపూర్ణ

నిరుద్యోగుల్లో.. ఆత్మస్థైర్యం...

మహిళలకు...

★ అడ్వాన్స్‌డ్ టైలరింగ్ అండ్ ఫ్యాషన్ డిజైనింగ్
★ మగ్గం అండ్ జర్‌దోషి ట్రైనింగ్
★ బ్యూటీషన్
★ ఎంఎస్ ఆఫీస్ కంప్యూటర్ ట్రైనింగ్

పురుషులకు...

★ మొబైల్ సర్వీసింగ్
★ డొమెస్టిక్ ఎలక్ట్రిషియన్, పంప్‌సెట్ రిపేరింగ్
★ ఎంఎస్ ఆఫీస్ కంప్యూటర్ శిక్షణ
★ పీసీ హార్డ్‌వేర్ అండ్ ల్యాప్‌టాప్ సర్వీసింగ్
★ నెట్‌వర్కింగ్
★ ట్యాలీ విత్ జీఎస్‌టీ

పరిగి, నమస్తే తెలంగాణ : బ్యాంకులు అంటేనే రుణాలు ఇవ్వడం, రికవరీ చేయడం అనేది అందరికీ తెలిసిన వాస్తవం... అలాంటిది నిరుద్యోగ యువతకు ప్రత్యేకంగా శిక్షణ ఇప్పించ డం, వారు తమ కాళ్లపై తాము నిలబడి ఆర్థికంగా ఎదగడంతోపాటు ఇతరులకు మార్గదర్శకంగా నిలవడం కోసం తమవంతుగా తోడ్పాటు అందిస్తున్నాయి ఈ బ్యాంకులు... తెలంగాణ, ఏపీ రాష్ట్ర ప్రభుత్వాలు, 6 బ్యాంకులు కలిసి ఈ వినూత్న కార్యక్రమాలకు దశాబ్దం క్రితం శ్రీకారం చుట్టాయి...45 రోజుల పాటు నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందింపజేస్తున్నాయి... చదువంటేనే ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగం కోసం అనే పరిస్థితి నుంచి సమాజంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందడం ద్వారానే సమాజాభివృద్ధి జరుగుతుందనే చక్కటి ఉద్దేశంతో యువత చేతులు కట్టుకొని ఊరికే కూర్చోకుండా వారి లో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ సంస్థ కృషి చేస్తున్నది.

20 07లో ఏర్పడిన బ్యాంకర్ల గ్రామీణ, ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ ఇంతింతై వటుడింతై అన్నట్లు మొదటి నుంచి చిన్నపాటి కార్యక్రమాలు రూపకల్పన చేసుకొని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా గ్రామీణ నిరుద్యోగ యువతలో ధైర్యాన్ని, తాను జీవించడంతోపాటు ఇతరులకు ఉపాధి కల్పించగలను అనే విశ్వాసాన్ని నెలకొల్పుతుంది. మహిళలు, పురుషులకు ప్రత్యేకమైన శిక్షణా తరగతులు నిర్వహించడం ద్వారా ఆయా రంగాల్లో వారు మరింత ఎదుగేందుకు తమవంతుగా తోడ్పాటు అందిస్తుంది. ఎక్కడైనా ఒకే రకమైన శిక్షణను మరోసారి ఏర్పాటు చేయకుండా ఇతర రకాల శిక్షణ ఇప్పించడంతో ఆయా ప్రాంతాల్లో శిక్షణ ఇచ్చిన యువత స్వయం ఉపా ధి అవకాశాలు మెరుగుపరుచుకొని ఆర్థికంగా ఎదుగడం ద్వారా కుటుంబాలు మరింత ప్రగతి పథంలో పయనించేందుకు ఈ సంస్థ దోహదం చేస్తున్నది.

425 కార్యక్రమాలు...11,600 మందికి శిక్షణ...

2007లో ఏర్పడిన బ్యాంకర్ల గ్రామీణ, ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ ఇప్పటి వరకు తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో మొత్తం 425 కార్యక్రమాలు నిర్వహించి 11,600 మందికి శిక్షణ ఇవ్వ డం జరిగింది. తెలంగాణ, ఏపీ రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు నా బార్డు, ఆంధ్రాబ్యాంకు, ఇండియన్ బ్యాంకు, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కార్పొరేషన్ బ్యా ంకు, కెనరా బ్యాంకులు ఈ సంస్థలో భాగస్వామ్యం ఉన్నాయి. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు, 6 బ్యాంకులు కలిసి ఈ సంస్థను నడిపిస్తున్నాయి. ఈ సంస్థ నిర్వహణ అంతా బ్యాంకర్లే చూస్తుంటారు. ఆయా బ్యాంకుల్లో పని చేస్తున్న అధికారులను ఈ సం స్థలో నియమించి కార్యక్రమాలు కొనసాగించేందుకు కృషి జరుగుతుంది. ఈ సం స్థలో పని చేసే వారందరికీ ఆయా బ్యాంకులే జీతభత్యాలు చెల్లిస్తుంటాయి. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా ఈ సంస్థ నిరుద్యోగ గ్రామీణ యువతకు ప్రత్యేక శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి వారికి 45 రోజుల పని దినాల్లో శిక్షణ ఇప్పించడం జరుగుతుంది. కేవలం శిక్షణ ఇచ్చి వారిని పంపించడం కాకుండా వారు తాము ఇచ్చిన శిక్షణను సద్వినియోగం చేసుకొని తమ కాళ్లపై తాము నిలబడగలిగారా, స్వయం ఉపాధి పొందుతున్నారా లేదా అని కూడా పరిశీలించడం జరుగుతుంది. బీఐఆర్ఈడీ సంస్థ ద్వారా రెండు రాష్ట్రాల్లో ఇప్పటివరకు 11,600 మందికి శిక్షణ ఇవ్వగా శిక్షణ పొందిన వారిలో 5,900 మంది మహిళలు ఉన్నారు. ఈ సంస్థ ద్వారా శిక్షణ పొందిన వారిలో 71 శాతం మంది స్వయం ఉపాధి పొందుతున్నట్లు తేలింది. తద్వారా ఈ శిక్షణలతో గ్రామీణ ప్రాంతాలలోని యువతలో మార్పు తీసుకువచ్చేందుకు జరుగుతున్న కృషి సత్ఫలితాలు ఇస్తుందని చెప్పవచ్చు. ప్రతి ఏటా 7 బ్యాచ్‌లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అందులో 5 బ్యాచ్‌లు పురుషులకు, 2 బ్యాచ్‌లు ప్రత్యేకంగా మహిళలకు ఈ శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. ఒక్కో బ్యాచ్‌లో 40 నుంచి 50 మందికి శిక్షణ ఇస్తారు. రాజేంద్రనగర్‌లో ఈ సంస్థకు 12 ఎకరాల స్థలం ఉండగా, అందులో ఉన్నటువంటి ప్రత్యేక శిక్షణా కేంద్రంలో 150 మందికి శిక్షణ, వసతి సౌకర్యం ఏర్పాటుకు అవకాశాలు ఉన్నాయి.

ప్రతి ఏటా రూ.2కోట్లు ఖర్చుతో శిక్షణ...

ప్రతి ఏటా ఈ సంస్థ ద్వారా నిరుద్యోగ యువతకు శిక్షణ కోసం రూ.2 కోట్లు ఖర్చు చేస్తున్నారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు, 6 బ్యాంకులు ఈ నిధులను సమకూరుస్తాయి. 45 రోజులపాటు శిక్షణ సందర్భంగా శిక్షణ పొందే వారికి మధ్యాహ్న భోజనం, సాయంత్రం టీ, స్నాక్స్ కూడా అందజేస్తారు. ఉద యం 10 నుంచి 5 గంటల వరకు ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడతాయి. శిక్షణ పొందిన వారికి స్వయం ఉపాధి కోసం ఆయా ప్రాంతాల్లోని బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యాని కి కూడా ప్రతిపాదిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఆయా బ్యాం కులు అందజేసే రుణాలతో శిక్షణ పొందిన వారు ప్రత్యేకంగా యూనిట్లు నెలకొల్పి వారు ఉపాధి పొందడంతోపాటు ఇతరులకు ఉపాధి కల్పించడం జరుగుతుంది. రాష్ట్రంలో తమ క్యాంపస్‌లో కాకుండా ఇతర చోట్ల శిక్షణకు వివిధ స్వచ్ఛంద సంస్థల వారితో కలిసి శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీ సత్యసాయి సేవా సమితి వారితో కలిసి అత్యధికంగా శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. శిక్షణ కోసం నిధులను బీఐఆర్ఈడీ కేటాయిస్తుండగా వసతి సౌకర్యాలు సత్యసాయి సేవా సంస్థ వారు కల్పించడం జరుగుతుంది. పరిగిలో ఏర్పాటు చేసి టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ పూర్తవగా వికారాబాద్‌లో మగ్గం వర్క్ శిక్షణ కొనసాగుతుంది. అలాగే సిరిసిల్ల, మంచిర్యాల, కొల్లాపూర్‌ల్లో శిక్షణా తరగతులు కొనసాగుతున్నాయి. ఈ శిక్షణలో భాగంగా ఆధునిక పద్ధతులలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడంతో యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని చెప్పవచ్చు.


టైలరింగ్‌లో మహిళలకు శిక్షణ ఇస్తున్న నిర్వాహకులు

యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకే ...



గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడానికి ఈ శిక్షణా తరగతులు దశాబ్దకాలంగా నిర్వహించడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లోనే ఈ శిక్షణా తరగతుల ముఖ్య ఉద్దేశం యువత స్వయం ఉపాధి వైపు ఆకర్షితులు కావడం ద్వారా వారు ఉపాధి పొందడంతోపాటు ఇతరులకు ఉపాధి కల్పించాలని. బీఐఆర్ఈడీ ద్వారా ప్రతి ఏటా 7 బ్యాచ్‌లుగా ఈ శిక్షణా తరగతులు కొనసాగిస్తున్నాం. శిక్షణ పొందిన వారిలో సుమారు 71శాతం మంది స్వయం ఉపాధి పొందుతున్నారు. తద్వారా మా సంస్థ ప్రధాన ఉద్దేశం నెరవేరుతుంది. శిక్షణా కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. వివిధ రంగాలలో నిష్ణాతులైన వారితో ఈ శిక్షణ ఇప్పించడం ద్వారా సులభంగా వారికి అర్థం అవుతుంది.

– ఏసేపు, బీఐఆర్ఈడీ డైరెక్టర్

టైలరింగ్‌లో ప్రత్యేక శిక్షణ...



45 రోజులపాటు కొనసాగిన శిక్షణా కార్యక్రమంలో మహిళలకు ప్రధానంగా టైలరింగ్‌లో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. ఆధునిక సమాజంలో కొత్తగా వస్తున్న డిజైన్లు, ఫ్యాషన్ డిజైన్లకు అనుగుణంగా ఈ శిక్షణ ఇచ్చాం. శిక్షణకు వచ్చిన వారిలో అందరికీ టైలరింగ్‌లో నిష్ణాతులుగా ఎదగడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుంది. మధ్యాహ్నం సైతం బయటకు వెళ్లకుండా శిక్షణా కేంద్రంలోనే భోజనం చేసి పెట్టడం ద్వారా శిక్షణకు వచ్చే వారంతా కేవలం శిక్షణ పైనే దృష్టి నిలిపేలా చూశారు. తద్వారా అందరూ ఇష్టంతో ఈ శిక్షణ పొందారు.

– నిర్మల, శిక్షకురాలు

క్రమ శిక్షణ నేర్చుకున్నాం...



స్వయం ఉపాధి కోసం ఈ శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేసినప్పటికీ జీవితంలో క్రమశిక్షణ నేర్చుకున్నాం. క్రమం తప్పకుండా, సమయానుకూలంగా శిక్షణా తరగతులకు హాజరు కావడం, శిక్షకురాలు సైతం సమయానికి రావడం వల్ల ప్రతి ఒక్కరిలో ఈ 45రోజుల శిక్షణ ఒక చక్కటి క్రమ శిక్షణను నేర్పించింది. ఈ క్రమ శిక్షణ ప్రతి పనిలోనూ ఉంటే జీవితంలో మరింత ఎత్తుకు ఎదుగడానికి ఎంతో దోహదం చేస్తుంది. బ్యాంకర్లంటే కేవలం రుణాలు ఇవ్వడం, వసూలు చేయడం అనుకునే వారం. ప్రత్యేకంగా ఈ శిక్షణా కార్యక్రమాలతో యువతకు చక్కటి మార్గ నిర్దేశం చేస్తున్నారు.

– స్వప్న, రంగాపూర్

అనేక కొత్త అంశాలు తెలుసుకున్నాం...



బీఐఆర్ఈడీ, శ్రీ సత్యసాయి సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్‌లో అనేక అంశాలు నేర్చుకున్నాము. టైలరింగ్‌కు సంబంధించి ప్రతి అంశాన్ని వివరణాత్మకంగా చెప్పడంతోపాటు ప్రతి ఒక్కరిపై శ్రద్ధ చూపించి నేర్పించారు. ఆధునిక డిజైన్లపై కూడా అవగాహన కల్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరాటంకంగా శిక్షణతో ఒక క్రమపద్ధతి అలవడింది. శిక్షణతోపాటు వివిధ అంశాలపై ప్రత్యేక ప్రసంగాలతో జీవితంలోనూ అనేక మంచి విషయాలు తెలుసుకోగలిగాము. స్వయం ఉపాధి పొందడంతోపాటు ఇతరులకు ఉపాధి కల్పించడానికి ఈ శిక్షణ ఎంతో తోడ్పడుతుంది.

– సుమతి, పరిగి

గ్రామీణ ప్రాంతాల వారికి ఎంతో ఉపయోగకరం...



వివిధ అంశాలలో ఇస్తున్నటువంటి శిక్షణ గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా మారింది. ప్రధానంగా బీఐఆర్ఈడీ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోనే ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించడం ద్వారా ఆయా ప్రాంతాల్లోని యువత స్వయం ఉపాధి వైపు దృష్టి మళ్లించేందుకు దోహదం చేస్తుంది. 45 రోజుల శిక్షణా తరగతుల సందర్భంగా టైలరింగ్‌లో వివిధ కొత్త అంశాలు నేర్పించారు. శిక్షణకు సంబంధించి అవసరమైన మెటీరియల్‌ను సైతం సంస్థ వారే సమకూర్చడం హర్షణీయం. ఇలాంటి శిక్షణా తరగతులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదం చేస్తాయి.

– మౌనిక, నాగారం

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM

MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM
MIRAJ CINEMAS మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN RADHIKA రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మీ కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సస్పెన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00

పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00

గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

పరిగి

ntnews.com ntvikarabad.com

నేడు హనుమాన్ మందిరంలో
ప్రత్యేక రుద్రాభిషేకం

పూడూరు : ఆధ్యాత్మిక సేవా మండలి ఆధ్వర్యంలో ఆదివారం హనుమాన్ మందిరంలో ప్రత్యేక రుద్రాభిషేకం నిర్వహిస్తున్నట్లు మండలి ప్రతినిధి ప్యాట మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు.మండలం పరిధిలోని ఎన్కెపల్లి హిల్స్ కళాశాల దగ్గరలోని హనుమాన్ ఆలయంలో ఉదయం 6 :30 గంటలకు ప్రత్యేక రుద్రాభిషేకం ప్రారంభమవుతుందని, భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నూతన సంవత్సర వేడుకలు
ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

పూడూరు : మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని చన్గోముల్ ఎస్సై ఆంజనేయులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యువకులు అర్ధరాత్రి మద్యం తాగి గొడవలు సృష్టించడంతో పాటు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకున్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని డిసెంబర్ 31 ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకుండా యువత శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. తాగి వాహనాలు నడిపినా, అతివేగంగా, ట్రిపుల్ డ్రైవ్‌తో వెళ్లినా కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కల్పించకుండా డీజేలు పెట్టొద్దని, పటాకులు కాల్చొద్దని తెలిపారు.

మరుగుదొడ్ల నిర్మాణాలపై కళాకారుల అవగాహన



ఐనాపూర్‌లో పాటలతో అవగాహన కల్పిస్తున్న కళాకారులు

దోమ : స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా శనివారం మండల పరిధిలోని ఐనాపూర్‌లో కళాకారులు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలందరూ ప్రభుత్వ నిధులతో మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కళాకారులు ఆటపాటలతో అవగాహన కల్పించడంతో పాటు పారిశుధ్రతపై వివరించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు రేషన్ డీలర్ సిద్ది రాములు పాల్గొన్నారు.

ఎంఈవో కార్యాలయానికి మరమ్మతులు



ఎంఈవో కార్యాలయానికి మరమ్మతులు చేస్తున్న మేస్త్రీలు

దోమ: మండల కేంద్రంలో మండల విద్యావనరుల కేంద్రానికి మరమ్మతులు చేస్తున్నారు. పై కప్పు సరిగాలేక వర్షాకాలం లీకేజీ అయి నీరు కార్యాలయంలోకి వస్తుంది. దీంతో కార్యాలయ నిర్వహణ ఖర్చులతో శనివారం పనులు ప్రారంభించారు. అయితే పై కప్పుపై మేస్త్రీలు సుత్తెతో ఇష్టం వచ్చినట్లు కొట్టడంతో రూఫ్ లెవల్ మరింత ధ్వంసమవుతుందని ప్రజా సంఘాల నాయకులు రామన్న మాదిగ, జాగటి వెంకటయ్య, కాంగ్రెస్ యువ నాయకుడు ఈడిగి రమేష్‌గౌడ్‌లు అభ్యంతరం వ్యక్తం పరిచారు. పనులు సున్నితంగా చేయాలని మేస్త్రీలకు సూచించారు.

వికలాపూర్‌లో ఫ్రెండ్స్ యూత్ ఏర్పాటు



యూత్ రిజిస్ట్రేషన్ పత్రాన్ని అందుకుంటున్న దృశ్యం

కులకచర్ల: మండల పరిధిలోని చౌడాపూర్ అనుబంధ గ్రామమైన వికలాపూర్‌లో ఫ్రెండ్స్ యూత్ ఏర్పాటు చేశారు. శనివారం రిజిస్ట్రేషన్ చేయించినట్లు ఫ్రెండ్స్ యూత్ తాలుకా అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షుడు అశోక్‌కుమార్, యూత్ సభ్యులు అశోక్, కరుణాకర్‌లు తెలిపారు.

కేవీఎం పాఠశాల ఆధ్వర్యంలో
ముగ్గుల పోటీలు





కులకచర్ల : మండల కేంద్రంలోని కేవీఎం పాఠశాలలో విద్యార్థినులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థినులు వివిధ రకాల ముగ్గులు వేసి పలువురిని ఆకట్టుకున్నారు. ప్రతిభను కనబర్చిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



వీరాపూర్ పాఠశాలలో ఘనంగా స్వ పరిపాలన దినోత్సవం



పాఠశాలలో స్వ పరిపాలనలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

కులకచర్ల: మండల పరిధిలోని వీరాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. వివిధ మండల అధికారుల పాత్రను నిర్వహించి పలువురిని ఆకట్టుకున్నారు. ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులను ఎంఈవో అబీబ్ హైమద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్దయ్యలు అభినందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి యువత కృషి చేయాలి

పూడూరు : గ్రామాభివృద్ధికి యువత స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తూ కృషి చేయాలని సర్పంచ్ పెంటయ్య సూచించారు. శనివారం మండలంలోని తిర్మలాపూర్ పంచాయతీకి అనుబంధ గ్రామమైన రాకంచర్లలో తాగునీటి పైపులైన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు ప్రాంతాల్లో నీటి సమస్య రాకుండా బోరు బావులను తవ్వించి తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. వీధిదీపాలు, మురుగు కాల్వలు, సీసీరోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు సూచించారు. యువకులు నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతూ గ్రామాభివృద్ధికి తోడ్పడాలన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంట్లో మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. గ్రామస్తులు ఉన్నారు.

నెహ్రూ యువకేంద్రం 4 మండలాల వలంటీర్‌గా ప్రసాద్‌గౌడ్

పూడూరు : మండలంలోని ఎన్కెపల్లికి చెందిన జి.ప్రసాద్‌గౌడ్‌ను వికారాబాద్, ధారూరు, నవాబుపేట, పూడూరు మండలాల నెహ్రూ యువకేంద్రం వలంటీర్‌గా నియమించినట్లు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కో – ఆర్డినేటర్ ఆర్.వెంకటేశం తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతలోని ప్రతిభను యువజన సంఘాల ద్వారా వెలికితీసి జాతీయ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడమే ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. యువతలో వృత్తి నైపుణ్యాన్ని పెంచడం వ్యక్తి వికాసం నాయకత్వ లక్షణాలను నేర్పడమే నెహ్రూ యువకేంద్రం ప్రధాన లక్ష్యమన్నారు. వలంటీర్‌గా నియామించినందుకు గాను ప్రసాద్‌గౌడ్ నెహ్రూ యువకేంద్రం ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల బీజేపీ అధ్యక్షుడు అనంతరాములు తదితరులు ఉన్నారు.

జనవరి 8,9 తేదీల్లో బంగారు మైసమ్మ జాతర

వికారాబాద్ రూరల్ : మండలంలోని నారాయణపూర్ వద్ద బంగారు మైసమ్మ జాతర జనవరి 8,9 తేదీల్లో నిర్వహించనున్నట్లు సర్పంచ్ ఆలంపల్లి సుభాన్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆలయ ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి చదును చేశారు. ఆలయ ఆవరణలో ఉన్న సత్రాలకు సున్నాలు వేయాలని, కొత్త రేకులను అమర్చాలని సంబంధిత నిర్వాహకులను ఆదేశించారు. ఈ జాతర ప్రతి మూడేండ్లకు ఒకసారి అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఇందులో భాగంగా 8న గ్రామం నుంచి మైసమ్మ ఆలయం వరకు పెద్ద సంఖ్యలో బోనాలతో ఊరేగింపు తీసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. 9న ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, జాతర ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. టీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేశం, కారోబార్ రాములు, గొల్ల కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కావలి వెంకటేశం, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

గ్రామాలను కులకచర్ల మండలంలోనే కొనసాగించాలి



మరికల్‌లో ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

కులకచర్ల: తమ గ్రామాలను కులకచర్ల మండలంలోనే కొనసాగించాలంటూ మరికల్, కొత్తపల్లి, మల్కాపూర్, కస్నాకల్వ గ్రామాలకు చెందిన ప్రజలు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు 13వ రోజుకు చేరింది. తమ గ్రామాలను మహబూబ్‌నగర్ జిల్లాలో విలీనం చేయడం వల్ల పలు రకాలుగా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కులకచర్ల మండలంలో ఉండగా గ్రామాల అభివృద్ధి జరిగిందని, ఇతర మండలంలో విలీనం చేయడం కారణంగా అభివృద్ధికి నోచుకోలేక పోతున్నామన్నారు. నాలుగు గ్రామాలను తిరిగి కులకచర్ల మండలంలో చేర్చే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఆయా గ్రామాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా ముక్కోటి ఏకాదశి హోమం



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

పరిగి, నమస్తే తెలంగాణ : ముక్కోటి ఏకాదశి సందర్భంగా పరిగి మండలంలోని కాళ్లాపూర్ పరిధిలోకి లొంక శ్రీ ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో శనివారం హోమం నిర్వహించారు. పరిగికి చెందిన గోపాల్ దంపతులు హోమం జరిపించారు. ఈ సందర్భంగా ప్రత్యేక భజనలు సైతం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ , ఆలయ కమిటీ అధ్యక్షుడు పాండు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన విహారయాత్రకు వెళ్లిన
కులకచర్ల కస్తూర్బా పాఠశాల విద్యార్థులు

కులకచర్ల : మండలకేంద్రంలోని కస్తూర్బా పాఠశాలకు చెందిన విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రలకు హైదరాబాద్‌కు వెళ్లారు. నగరంలోని జూపార్క్‌తో పాటు, సాలార్‌జంగ్ మ్యూజియం, ఇతర ప్రదేశాలకు తీసుకెళ్లి చూపించినట్లు పాఠశాల ఎస్‌వో దేవి తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేకించి విద్యార్థులకు విజ్ఞాన విహార యాత్రలకు అనుమతి ఇవ్వడంతో విద్యార్థులు తమ పాఠ్యాంశాల్లోని వివిధ ప్రదేశాలను చూసే అవకాశం కలిగిందని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. అవకాశం కల్పించిన ప్రభుత్వానికి ధన్యావాదాలు తెలిపారు.



విజ్ఞానయాత్రకు వెళ్లిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

డ్రంకన్‌డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి

రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో మూడు పోలీస్ స్టేషన్‌లు

మొయినాబాద్ : సరదా...వ్యసనం...వ్యక్తిగత సమస్యలు...మానసిక ఒత్తిడి...కారణమేదైనా గాని ఉపశమనం పొందేందుకు కొందరు మద్యం తాగడం పరిపాటిగా మారింది. బార్‌కు వెళ్లిన మద్యం ప్రియులు ఫుల్లుగా తాగుతున్నారు. మత్తు ఎక్కువై అదే మైకంగా వాహనాలు నడిపిస్తుండడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఎక్కువగా యువత ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ చేస్తున్నారు. దీనికి తోడు రాత్రి సమయాల్లో మద్యం సేవించి అతివేగంతో వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. దీన్ని అరికట్టేందుకు పోలీసులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. రాత్రి వేళల్లో డ్రంకెన్ అండ్ డ్రైవ్‌పై బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. మోతాదు మించితే చాలు జరిమానా విధిస్తున్నారు. కొందరిని జైలుకు పంపుతున్నారు.

రాజేంద్రనగర్ డివిజన్ ట్రాఫిక్ పోలీస్ పరిధిలోనికి మొయినాబాద్, రాజేంద్రనగర్, మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లు (లా అండ్ ఆర్డర్ పోలీసు స్టేషన్‌లు) వస్తాయి. గత మూడు ఏండ్ల నుంచి రాజేంద్రనగర్ డివిజన్ ట్రాఫిక్ పోలీసులు డ్రంకెన్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సాయంత్రం సమయంలో ట్రాఫిక్ పోలీస్‌లు డ్రెంకెన్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. 35 శాతంపైగా హాల్కాహాల్ శాతం ఉన్న నిషా చారులపై పోలీసులు కేసు నమోదు చేసి వారి వాహనాలను సీజ్ చేస్తున్నారు. రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోనికి వచ్చే మూడు పోలీస్ స్టేషన్ పరిధిలో గత మూడు ఏండ్లుగా 4, 282 కేసులు నమోదు చేశారు. బ్రీత్ ఎనలైజర్ ద్వారా వాహనదారుడు మద్యం సేవించిన విషయాన్ని గుర్తిస్తున్నారు. మద్యం బాబులపై కేసులు నమోదు చేసి జైల్‌కు పంపుతున్నారు. గత మూడు ఏండ్ల నుంచి కేసులు అయిన వారిలో 590 మందికి జైలు శిక్షణ విదించారు.

ఇలా గుర్తింపు ...జరిమానా...జైలు

- ....పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లోని పోలీసులు బ్రీత్ ఎనలైజర్‌ను వాహన చోదకుడి నోటి ముందు పెట్టి శ్వాస వదులుమంటారు. శ్వాస వదిలిన వ్యక్తి మద్యం సేవించి ఉన్నట్లయితే ఆ యంత్రంలో ఆల్కహాల్ శాతం నమోదవుతుంది.
- తక్కువ మోతాదు(బీరు లేదా 15 ఎంఎల్ మద్యం) సేవిస్తే 30 శాతంగా చూపిస్తుంది.
- ఎక్కువ మోతాదులో మద్యం సేవించినట్లయితే 60 శాతం నుంచి 120 శాతం వరకు ఆల్కహాలు శరీరంలో ఉన్నట్లు యంత్రంలో చూపిస్తుంది.
- శ్వాస వదిలినప్పుడు యంత్రంలో కనీసం 35 శాతం ఎక్కువ ఆల్కాహాల్ సేవించినట్లు నమోదైతే అతనిపై కేసు నమోదు చేస్తారు.
- శ్వాస పరీక్షల సమయం , ఎంత శాతం ఆల్కాహాలు సేవించారనే విషయాన్నీ శ్వాస యంత్రం నుంచి రసీదు బయటకు వస్తుంది. ఈ మేరకు కేసు నమోదు చేసిన తర్వాత వాహనాన్ని పోలీసుల స్వాధీనం చేసుకుంటారు. వాహనదారుడిని మరుసటి రోజు న్యాయస్థానంలో హాజరుపరుస్తారు.
- మద్యం తాగి వాహనాలు నడిపితే శిక్షలు కఠనంగానే ఉన్నాయి. మోటారు సైకిళ్ల , కార్లు. జీపులు , లారీలు ఇలా అన్ని రకాల వాహన చోదకులు, డ్రైవర్లు ఎవ్వరైనా సరే మద్యం తాగి నడిపితే వారి జేబులకు చిల్లులు పడాల్సిందే.
- మద్యం తాగి వాహనం నడిపితే 185(ఏ) సెక్షన్ కింద కేసు నమోదు చేస్తున్నారు పోలీసులు. ద్విచక్ర, మూడు, నాలుగు చక్రాల వాహనాలను మద్యం తాగి నడిపితే ఇక కేసులు నమోదు చేయడమే కాకుండా వాహనాలు సీజ్ చేస్తున్నారు. పోలీసులు కేసులు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేస్తుండగా న్యాయమూర్తి ఒక్కొక్కరికి రూ. 2 వేల నుంచి 5 వేల వరకు జరిమానా విధిస్తారు. కొన్ని సమయాల్లో జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా విధిస్తుంటారు.

రోడ్డు ప్రమాదాల నివారణకే...

వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపటంతోనే ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రభుత్వ సర్వేలో తేలడంతో ప్రమాదాలను నివారించడానికి పోలీసులు దృష్టి కేంద్రీకరించారు. సాయంత్రం సమయంతో 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు డ్రంకెన్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. బ్రీత్ ఎనలైజర్ యంత్రం ద్వారా నిషా చరులను గుర్తించి వారిపై ట్రాఫిక్ పోలీసులు కొరడ ఝులిపిస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు మద్యం మత్తులో నడపటంతో ఎంతో మంది విలువైన ప్రాణాలను కోల్పోవడంతో పాటు తమ కుటుంబాలను రోడ్డు పాలు చేస్తున్నారు. కొందరు ప్రమాదాలకు గుర్రై కాళ్లు , చేతులు పోగొట్టుకుని ఇబ్బందులు పడుతున్నారు. వాటిని తగ్గించడానికే పోలీసులు డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్నారు. 2015లో 769 మందిపై కేసులు నమోదు ఇద్దరు జైలు పాలు కాగా, 2016లో 1320 కేసులు నమోదు అయి 38 మంది జైలు పాలు అయ్యారు. 2017లో 2113 మందిపై కేసులు నమోదు కాగా 550 మంది జైలు శిక్ష అనుభవించారు. ప్రతి ఏడాది కేసులు పెరుగుతూ వస్తున్నాయి. దీన్ని బట్టి చూస్తే మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వాహన చోదకులు పెరుగుతూ వస్తున్నారు. పోలీసులు ప్రతి వారానికి ఒక్క సారి ఒక్కో ఏరియాలో డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టడంతో నిషాచరుల బాగోతం బయటపడుతుంది. బ్రీత్ ఎనలైజర్ యంత్రం మద్యం సేవించిన వారి నోటి వద్ద పెట్టి శ్వాస వదలమని చెప్పగానే ఆల్కాహాల్ శాతం గుర్తించి వెంటనే రసీదు బయటకు వచ్చేస్తుంది. వారిని కాపాడటానికి అవకాశం లేని పరిస్థితి నెలకొన్నది.

డిజెంబర్ 31న రాత్రంతా తనిఖీలు...

డిసెంబర్ 31న డివిజన్ పరిధిలో మొయినాబాద్, అత్తాపూర్, ఆరంఘర్ ప్రాంతాల్లో డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టడానికి ట్రాఫిక్ పోలీసులు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. మూడు బృందాలుగా ఏర్పడి ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో 10 మంది సిబ్బందితో తనిఖీల చేపట్టడానికి సిద్ధమైనారు. ప్రతి టీంకు రెండు బ్రీత్ ఎనలైజర్ యంత్రాలు కేటాయిస్తున్నారు. మూడు బృందాలుగా తనిఖీలు నిర్వహిస్తుండగా సర్కల్ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షించనున్నారు. ట్రాఫిక్ పోలీసులతో పాటు సివిల్ పోలీసులు డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పాల్గొని నిషాచరుల భరతం పట్టడానికి సైబరాబాద్ పోలీసులు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఈ రోజు ఆనందంగా గడుపుతారు. మీకు ఇష్టమైన వారితో కలిసి వినోదయాత్ర చేస్తారు. వృత్తిలో అనుకూలమైన మార్పులు ఏర్పడతాయి. వివాదాల్లో, కోర్టు కేసుల్లో విజయం సాధిస్తారు. మీ కుటుంబ సభ్యులతో ఉన్న వివాదాలు సమసిపోతాయి. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది.

వృషభం : ఈ రోజు వృత్తిపరంగా అనుకూలంగా ఉంటుంది. మీ కోరిక నెరవేరడం, లక్ష్యానికి చేరువవడం జరుగుతుంది. వాయిదా పడుతున్న పనులు పూర్తవుతాయి. ఉద్యోగవిషయంలో విదేశీయానానికి సంబంధించి శుభవార్త వింటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.

మిథునం : ఈ రోజు మీ కుటుంబ సభ్యులతో, జీవిత భాగస్వామితో కానీ వ్యవహరించేప్పుడు కొంత జాగ్రత్త అవసరం. అనవసర వివాదాలకు తావివ్వకండి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం.

కర్కాటకం : ఈ రోజు మీ పైఅధికారులతో కానీ, సహోద్యోగుల తో, స్నేహ పూర్వకంగా మెలగడం మంచిది. అనుకోని వివాదాలు జరిగే అవకాశముంటుంది కాబట్టి కోపానికి, ఆవేశానికి తావివ్వకండి. వాద వివాదాలకు దూరంగా ఉండండి. శివారాధన మేలు చేస్తుంది.

సింహం : మీ జీవిత భాగస్వామితో ఆనందంగా గడుపుతారు. మీ పిల్లలు మీ ఆనందాన్ని రెట్టింపు చేస్తారు. ప్రయాణం కానీ, దేవాలయ సందర్శన కానీ చేస్తారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వ్యాపారంలో అనుకూల ఫలితాలుంటాయి.

కన్య : ఈ రోజు చాలా కాలం నుంచి వాయిదా పడుతున్న పనులు చేయడానికి అనుకూలంగా ఉంటుంది. వాటిని విజయవంతంగా పూర్తిచేయగలుగుతారు. అలాగే ఉద్యోగంలో మీ పనికి మంచి గుర్తింపు వస్తుంది. ప్రయాణాలకు సాధారణ దినం.

తుల : ఈ రోజు డబ్బు విషయంలో కొంత సామాన్యంగా ఉంటుంది. అవసరానికి తగిన డబ్బు లభించక పోవడం, పెట్టుబడుల కారణంగా నష్టపోవడం కానీ జరగవచ్చు. ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనువైన దినం కాదు.

వృశ్చికం : ఈ రోజు ఆరోగ్యం కొంత సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. అలాగే మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం.

ధనుస్సు : ఈ రోజు ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావడమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొని డబ్బు, చేపట్టిన పనిలో విజయం వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త వింటారు.

మకరం : ఈ రోజు చేపట్టిన పనులు వాయిదా పడటం, అనుకోని అడ్డంకులు రావడం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి. విజయం మీ సొంతమవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి, మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకోవడం మంచిది.

కుంభం : ఈ రోజు దూర ప్రదేశం నుంచి ఒక శుభ వార్త వింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పైఅధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణం చేసే అవకాశముంటుంది. బంధువులను కలుసుకుంటారు.

మీనం : ఈ రోజు ఆరోగ్యం విషయంలో కొంచె శ్రద్ధ అవసరం. నేత సంబంధ మైన సమస్యలు కానీ, ఎలర్జీ బారిన పడే అవకాశముంటుంది. అలాగే మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీలవుతారు. ఆర్థిక విషయాల్లో కూడా కొంత జాగ్రత్త అవసరం. డబ్బు ఎక్కువ దగ్గర పెట్టుకుని ప్రయాణం చేయకండి.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

డీజేలు ఏర్పాటు చేస్తే
చర్యలు తప్పవు

- నూతన వేడుకలను ఆనందంగా జరుపుకోవాలి
- మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులే..
- మద్యం, రెస్టారెంట్లు కేటాయించిన సమయం లోపు మూసివేయాలి
- పట్టణంలో సీసీ కెమెరాలు పని చేస్తున్నాయి
- డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే సహించేది లేదు
- డీఎస్పీ శిరీష


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ శిరీష

వికారాబాద్ టౌన్ : నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా 31న అర్ధరాత్రి ఎక్కడ డీజేలు ఏర్పాటు చేస్తే చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని డీఎస్పీ శిరీష అన్నారు. శనివారం వికారాబాద్ డీఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఆమె మాట్లాడుతూ రాత్రి 10 గంటల నుంచి ఉదయం 10 గంటల వరకు మద్యం సేవించి రోడ్లపై కనిపించ రాదన్నారు. మద్యం, రెస్టారెంట్లు కేటాయించిన సమయం లోపు మూసివేయాలన్నారు. డీజేలు ఏర్పాటు చేస్తే 188 ఐపీసీ కింద కేసు నమోదు చేస్తామని ఆమె హెచ్చరించారు. డ్రక్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే సహించేది లేదన్నారు. నూతన వేడుకల సందర్భంగా ఫైర్ ఆర్మీలను ఉపయోగించి గాలిలోకి కాలిస్తే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణంలో అన్ని చోట్లా సీసీ కెమెరాలు పని చేస్తున్నాయని, ఎక్కడ ఎవరు దొరికిన పోలీస్ స్టేషన్‌కు రావాల్సిందేనన్నారు. అమ్మాయిలపై అసభ్యంగా ప్రవర్తిస్తే చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులు సివిల్ దుస్తుల్లో ఉండి గాలింపులు చేస్తుంటారన్నారు. పట్టణంలోని అన్ని కాలనీల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తూనే ఉంటామన్నారు. ఎవరికైనా ఇబ్బందులు కలిగితే 181కి ఫోన్ చేయాలన్నారు. అదేవిధంగా వికారాబాద్, మోమిన్‌పేట, ధారూరు సీఐలు 9440627354, 9490617966, 9704664503 వక్షంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వికారాబాద్, మోమిన్‌పేట, ధారూరు సీఐలు మాగంటి వెంకట్‌రామయ్య, శ్రీనివాస్, ఉపేందర్, ఎస్సైలు సురేశ్, ఏడు కొండలు, సంతోష్ పాల్గొన్నారు.

వార్షిక తనిఖీ నివేదిక ...

రౌడీలు, కేడీలు, డీసీలు, అనుమానితులతో వార్షిక తనిఖీ నివేదికను నిర్వహించారు. డివిజన్‌లో 76 మంది రౌడీలు, 159 మంది కేడీలు, 10 మంది డీసీలు, పలువురు అనుమానితులపై ఇదివరకే కేసులు నమోదు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా నేర చరిత్ర ఉన్న వారి వయస్సు 50 ఏండ్లు పూర్తి అయితే వారి కుటుంబ వివరాలను తెలుసుకొని కేసులు కొట్టివేస్తున్నట్లు ఆమె తెలిపారు. డివిజన్‌లో ఉన్న 13 మంది హిస్టరిపిట్స్ మూసివేయడం జరుగుతుందన్నారు. కేసులు కొట్టివేసిన తర్వాత మళ్లీ గొడవలకు తావిస్తే కఠినమైన కేసులు పెడుతామన్నారు. డివిజన్‌లో నేరాల తీవ్రత ఆధారంగా కొత్తగా 8 మందిపై హిస్టరిపిట్స్ నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలి

బంట్వారం : నూతన సంవత్సర వేడుకలను శాంతి యుతంగా జరుపుకోవాలని ఎస్ఐ శేఖర్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా డీజేలు ఏర్పాటు చేయరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, బైక్‌పై ముగ్గురు, నలుగురు ప్రయాణించరాదని ఆయన పేర్కొన్నారు. రేవ్ పార్టీలు నిర్వహించే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అల్లర్లు లేకుండా శాంతియుతంగా వేడుకలు చేసుకొని ఇంటికి చేరుకొని తల్లిదండ్రులతో సంతోషాన్ని పంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా మద్యం షాపులను రాత్రి 10 గంటల వరకే తెరిచి ఉంచాలని, నిర్ణిత సమయం కన్న ఎక్కువ సేపు తెరిచిన షాపులపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు.

రేపు సీఎం కేసీఆర్‌కు పాలాభిషేకం

బంట్వారం : రాష్ట్ర వ్యాప్తంగా జనవరి నుంచి 24 గంటలపాటు విద్యుత్‌ను సరఫరా చేయనున్న సీఎం కేసీఆర్‌కు సోమవారం పాలాభిషేకం నిర్వహించనున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ కె.లక్ష్మారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వారి కష్టాలను తెలుసుకున్న మొదటి సీఎం అన్నారు. గతంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పంటలు ఎండిన చరిత్రలు ఉన్నాయని, దీంతో ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఉన్నాయన్నారు. ఇలాంటి సమస్యలను ఎరిగిన కేసీఆర్ ఇక రాష్ట్రంలో రైతులకు విద్యుత్ సమస్య ఉండరాదని, 24 గంటలు విద్యుత్ అందించేందుకు నడుం బిగించారన్నారు. అందుకు జనవరి 1 నుంచే రైతులకు 24 గంటలపాటు విద్యుత్ అందించడం జరుగుతుందన్నారు. మండల కేంద్రంలో నిర్వహించే పాలాభిషేకం కార్యక్రమానికి రైతులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు తెలిపారు.

ప్రైవేట్ పీఈటీల జిల్లా కమిటీ ఎన్నిక


నూతన జిల్లా కమిటీ సభ్యులు

వికారాబాద్ టౌన్ : ప్రైవేట్ పాఠశాలల పీఈటీల జిల్లా కమిటీని శనివారం పట్టణంలోని మండల పరిషత్ ఆవరణలో ఎన్నుకోవడం జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడిగా హన్మంత్, ఉపాధ్యక్షులుగా వెంకట్, ప్రభాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా లాలుప్రసాద్, కుమార్, సంతోష్, బందయ్య, తిరుమలయ్య, రాఘవేందర్‌రెడ్డి, గోపాల్, అనీల్, గోపాల్‌రెడ్డి, భానుప్రకాశ్, మధు, రఫీక్, కొండల్‌రెడ్డి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రైవైటే పాఠశాలల్లో పని చేస్తున్న పీఈటీల సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. పీఈటీలు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకరావాలన్నారు.

గ్రామ కమిటీలతోనే పార్టీ బలోపేతం


నూతన కమిటీలతో మండల కమిటీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి

ధారూరు : గ్రామ కమిటీలతోనే కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయుటకు కృషి చేస్తామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు రఘువీరారెడ్డి అన్నారు. మండల పరిధిలోని హరిదాస్‌పల్లి, చింతకుంట, ఎబ్బనూరు గ్రామాల్లో పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశాల్లో గ్రామ కమిటీలను ఎన్నుకున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, పార్టీకి ఓటర్ల మద్దతు ఎంతగానో ఉందని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాములు, మాజీ డీసీసీ కార్యదర్శి బుజ్జయ్యగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.సంగమేశ్వర్‌రావు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు యాదయ్యగౌడ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేశ్, బీసీ సెల్ అధ్యక్షుడు గోవర్ధన్, మైనార్టీ సెల్ సెల్ అధ్యక్షుడు గఫార్, యువజన పార్లమెంటరీ సెక్రటరీ అధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్, యువజన మండల అధ్యక్షుడు అశోక్‌ముదిరాజ్, ప్రజా ప్రతినిధులు, పార్టీ బాధ్యులు పాల్గొన్నారు.

భూ రికార్డుల ప్రక్షాళన చక్కటి మార్గం


రైతులకు పత్రాలను అందజేస్తున్న తహసీల్దార్ షాహెదాబేగం

మోమిన్‌పేట : భూ సమస్య లేని గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం పకడ్బందీగా గ్రామాల్లో నిర్వహించిన భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం చక్కటి మార్గమైందని తహసీల్దార్ షాహేదాబేగం, మేకవనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం పాత కోల్కుందలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 526 ఖాతాలకుగాను 234 సర్వే నెంబరుల్లో 1627 ఎకరాల తొమ్మిది గుంటల భూమి ఉందన్నారు. గత నెలలో గ్రామంలో నిర్వహించిన భూ రికార్డుల ప్రక్షాళనలో సమస్యల పరిష్కరం కొరకు రైతుల నుంచి 186 దరఖాస్తులు వచ్చాయన్నారు. రైతుల ద్వారా వచ్చి దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారణ చేసి గ్రామంలో భూ సమస్యలు లేని గ్రామంగా తీర్చామన్నారు. కార్యక్రమంలో వీఆర్వో నర్సింహులు, వీఆర్ఏ అనిల్, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి
- విద్యార్థుల ఉత్తీర్ణత పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి
- ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- ఎమ్మెల్యే సంజీవరావు
- వాల్ పోస్టర్, క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరావు

వికారాబాద్ టౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి కోసం అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తుందని ఎమ్మెల్యే బి.సంజీవరావు అన్నారు. శనివారం వికారాబాద్ మండల పరిషత్ ఆవరణలోని రవీంధ్ర మండపంలో టీయూటీఎఫ్ వాల్ పోస్టర్, క్యాలెండర్, నూతన డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల తల్లిదండ్రులు మెచ్చే విధంగా బోధన తీరులో ఉపాధ్యాయుల మార్పు వచ్చిందన్నారు. అందుకు తగ్గట్లుగా విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి నాణ్యమైన విద్యను పొందాలన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అంకిత భావంతో పని చేస్తే ఉత్తీర్ణత శాతం తప్పనిసరిగా పెరుగుతుందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విఠల్ మాట్లాడుతూ 2004 తర్వాత నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అందించాలని కోరారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న పండితుల అప్‌గ్రేడేషన్, మహిళ ఉపాధ్యాయులకు రెండ్లేండ్ల చైల్డ్‌లైన్‌కేర్ సెలవులు మంజూరు చేయాలన్నారు. జిల్లాలోని డివిజన్లల్లో ఉప విద్యాధికారిని నియమించి ఇన్‌చార్జిలను తొలిగించాలన్నారు. అప్పుడే విద్యాభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు కలుగవన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొండల్‌రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులురాలు భాగ్యలక్ష్మి, జడ్పీటీసీ ముత్తహర్ షరీఫ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేశ్, టీయూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, గౌరవ అధ్యక్షుడు మధన్‌రెడ్డి, ఆయా మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, ఉపాధ్యాయులు

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవాబుపేట : నూతన క్యాలెండర్‌ను మండల కేంద్రంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శివకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీఆర్టీయూ సంఘ కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు ఉపాధ్యాయులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. అందుకోసం ఉపాధ్యాయులందరూ పాటు పడాలని సూచించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పాండురంగారెడ్డి, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, కార్యదర్శి నరహరి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శివకుమార్

ఫాంపాండ్‌తో సాగు నీరు..

నవాబుపేట : ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించుకున్న ఫాంపాండ్స్‌లతో భూగర్భ జలాలు వృద్ధి చెంది సాగు నీటికి ఉపయోగంగా మారాయని రైతు శిక్షణ కేంద్రం అధికారి లావణ్య అన్నారు. ఆత్మ ఆధ్వర్యంలో మండల పరిధిలోని చిట్టిగిద్దలో రెండు రోజుల పాటు రైతులకు సాగు నీటి పద్ధతులపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండోవ రోజు శనివారం యావపూర్‌లో బుచ్చయ్య క్షేత్రంతో నిర్మించిన ఫాంపాండ్ గూర్చి రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాగు నీటి వనరులను సరైనా విధంగా ఉపయోగించుకోవాలని అన్నారు. అదేవిధంగా సాగు నీటి అభివృద్ధి కోసం నిర్వహిస్తున్న పనులను కూడా సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. అనువైన చోట ఫాంపాండ్లను నిర్మించుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏవో గంగమల్లు, టీఏ జగ్గదీశ్వర్, ఏఈవోలు రమేశ్, సౌజన్య, రైతులు పాల్గొన్నారు.


ఫాంపాండ్ గురించి రైతులకు వివరిస్తున్న మండల అధికారి లావణ్య

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

వైస్ ఎంపీపీ బద్దం శశిధర్‌రెడ్డి

శంకర్‌పల్లి : ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని శంకర్‌పల్లి మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడు బద్దం శశిధర్‌రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని సాయినగర్ కాలనీలోని సాయిబాబా మందిరంలో నివేదిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంజనీ సుఖీభవ వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎలాంటి మందులు అవసరం లేని అతి ప్రాచీన భారతీయ చికిత్సవిధానాన్ని ప్రజలకు అంజనీ సుఖీభవ వారు అందిచడం అభినందనీయమన్నారు. ప్రకృతి పరంగా సహజసిద్ధమైన చికిత్సలు చేయించుకోవడానికి రోగులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వైద్య శిబిరంలో డాక్టర్లు రామసుబ్రమణ్యం, శ్రీకాన్సి, శారదారెడ్డి 195 మందికి వైద్యపరిక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, గుడి మల్కాపూర్ ఏయంసీ వైస్ చైర్మన్ డీ.వెంకట్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బి.వెంకట్‌రాంరెడ్డి, రవిందర్‌రెడ్డి, నరోత్తంరెడ్డి, మైపాల్‌రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతుకు అన్నివేళలా అండగా ఉంటాం

కంది క్వింటాలుకు రూ.5450 మద్దతు ధర

జిల్లాలో 7 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

రైతులు మోసపోకుండా మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు

జనవరి నుంచి నిరంతర విద్యుత్

రాష్ట్ర రవాణా శాఖామాత్యులు మహేందర్‌రెడ్డి



కొడంగల్ మార్కెట్ యార్డ్‌లో కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి తదితరులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ : సీఎం కేసీఆర్ రైతు బిడ్డ కావడంతో రైతులకు మద్దతు ధరను అందించేందుకు అన్నింటా సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖామాత్యులు పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్ అండ్‌బీ అథితిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంది సీజన్‌లో రైతులకు మద్దతు ధరను అందించేందుకుగాను ప్రభుత్వం చర్యలు చేపడుతూ రాష్ట్రం మొత్తంలో 95 కంది కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరను అందిస్తుందన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 12, వికారాబాద్ జిల్లాలో 7 కంది కొనుగోలు కేంద్రాల రైతులకు అందుబాటులో ఉంచిందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించుకున్న పంటను అమ్ముకోవడంలో దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కంది కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి క్వింటాలుకు రూ.5450 మద్దతు ధరను కల్పిస్తుందన్నారు. కంది పంటకే కాకుండా రాష్ట్రంలో రైతులు పండించే వరి, జొన్న, పత్తి, మినుములు తదితర పంటలకు మద్దతు ధరను అందించేందుకు కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో రైతు సంక్షేమమే ప్రధానంగా భావిస్తు ప్రభుత్వం సంక్షేమానికి చర్యలు చేపడుతుందన్నారు. రైతులకు అందుబాటులో ఉండే విధంగా జిల్లాలో బషీరాబాద్ తదితర రెండు చోట్ల కొత్త మార్కెట్ యార్డ్‌ల ఏర్పాటు చేపట్టిందన్నారు. అదేవిదంగా కొడంగల్ మార్కెట్ యార్డ్‌ను కూడా త్వరలో ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ప్రక్రియ చేపట్టటం జరుగుతుందన్నారు. రైతులు పంట నిల్వలు చేపట్టుకునేందుకుగాను జిల్లాలో రూ.57 కోట్లుతో 47 గోదాంల నిర్మాణం చేపట్టిందన్నారు. అదేవిధంగా కొత్త సంవత్సరంలో రైతులు పంట సాగు చేపట్టేందుకు ఒకరిపై ఆధారపడకుండా ఉండే విధంగా సంవత్సరానికి ఎకరాకు రూ.8వేలు అందించే చర్యలు చేపట్టటం జరుగుతుందన్నారు.

దేశంలో ఎక్కడా అమలుకాని విధంగా జనవరి 1వ తేదీ నుంచి రైతులకు 24గంటల నిరంతర విద్యుత్ సరఫరాను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందన్నారు. ప్రతి గ్రామానికి విద్యుత్ వెలుగులు అందించేందుకుట్రాన్స్‌ఫార్మర్‌లు, స్తంభాలు మంజూరు చేస్తుందన్నారు. ప్రస్తుతం ప్రతి మండలంలో రూ.3, 4 కోట్లు వ్యయంతో 5 విద్యుత్ బస్‌స్టేషన్‌ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.ఇంటింటికి తాగునీటి సౌకార్యాలను అందించే విధంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మిషన్ భగీరథ పథకం పనులు వేగవంగా కొనసాగుతున్నాయన్నారు. ముదిరాజ్ మత్స్య కార్మికులకు కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టిందన్నారు. అవసరం మేరకు గ్రామాలకు రోడ్ల ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం కాబడినట్లు పేర్కొన్నారు. కొడంగల్ మండల పరిధిలోకళ్యాణ లక్ష్మి పథకం కింద 200– 300ల వరకు లబ్ధిదారులకు చెక్కులు అందించాల్సి ఉందని, వచ్చే నెల మొదటివారంలో డిప్యూటీ సీఎం పర్యటన ఖరారు కానుందని, ఆయన చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.

జిల్లాలో కొడంగల్ నియోకవర్గం చాలా వెనుకబడి ఉందని, అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టటం జరుగుతుందని, స్వయంగా గ్రామాలను సందర్శించి అభివృద్ధికి ప్రణాళికలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి, ఎంపీపీ కన్నం దయాకర్‌రెడ్డి, జడ్పీటీసీ శరణమ్మ, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, ఎంపీటీసీ సభ్యులు ఏన్గుల భాస్కర్, వైస్ ఎంపీపీ నర్సిములు, రుద్రారం సర్పంచ్ దామోదర్‌రెడ్డి, మాజీ జడ్పీవైస్ చైర్మన్ కృష్ణ, ఆర్‌డీవో వేణుమాధవ రావు, మార్క్‌ఫెడ్ జిల్లా అధికారిణి జ్యోతి, తహసీల్దార్ వెంకటేష్, ఎంపీడీవో వీరబ్రహ్మాచారి, టీఆర్ఎస్ నాయకులు జయతీర్థాచారి, దత్తురెడ్డి, దత్తునాయక్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని ఆదుకుంటాం

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి పరామర్శ



మెట్లకుంటలో రమణారెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి

బొంరాస్‌పేట : రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన నాందార్‌పూర్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త కటికె సురేందర్ కుటుంబాన్ని ఆదుకుంటామని ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం గ్రామం లో మృతుడి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. సురేందర్ కొడు కు, కూతురును కార్పొరేట్ కళాశాలలో చదివించే బాధ్యత తీసుకుంటామని, సీఎంఆర్‌ఎఫ్ నుంచి ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తామని, పార్టీలో సభ్యత్వం ఉన్నందున బీమా డబ్బులు ఇప్పించేలా చూస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా మెట్లకుంటలో టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు రమణారెడ్డిని, దుద్యాల గ్రామంలో తాలుకా జాగృతి అధ్యక్షురాలు కవితను నరేందర్‌రెడ్డి పరామర్శించారు. రమణారెడ్డి తల్లి, కవిత అక్క ఇటీవలే మృతిచెందిన విషయం తెలిసిందే. ఆయన వెంట మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి సమన్వయకర్త మహేందర్‌రెడ్డి, పార్టీ నాయకులు మధుయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, బండ శ్రీను, అంజిలయ్య, ఎల్లప్ప, నరేష్‌గౌడ్, బసిరెడ్డి ఉన్నారు.

మున్నూరు కాపులు అన్నిరంగాల్లో రాణించాలి



వికారాబాద్‌లో పేర్ల నమోదు పుస్తకాన్ని చూపుతున్న మున్నూరు కాపు నాయకులు

వికారాబాద్ టౌన్ : రాష్ట్రంలో మున్నూరు కాపులు 13లక్షల మంది ఉన్నారని, అన్ని రంగాల్లో రాణించాలని మున్నూరు కాపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ దేవయ్య పేర్కొన్నారు. శనివారం వికారాబాద్ పట్టణంలో మున్నూరు కాపు జిల్లా నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల కులస్తులకు పలు సంక్షేమ పథకాలను అందిస్తూ వారి మేలు కోరడం సంతోషకరమన్నారు. మున్నూరు కాపులు మొదటి నుంచి వ్యవసాయాన్ని నమ్ముకొని బతుకుతున్నారని , జనాభా ప్రకారం అన్ని రకాల రిజర్వేషన్లు అందించేందుకు ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. మున్నూరు కాపుల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేయాలన్నారు. కాపుల మహిళలు అభివృద్ధి చెందేందుకు వడ్డీలేని రుణాలు అందించాలన్నారు. మున్నూరు కాపులు ఐక్యత కోసం అన్ని జిల్లాలో కమిటీల ను వేయడం జరుగుతుందన్నారు. త్వరలో వికారాబాద్‌లో కూడా నూతనంగా మున్నూరు కాపు కమిటీని నియమిస్తామన్నారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యద్శి లక్ష్మణ్, నాయకులు నంద కిషోర్, గ్రేటర్ హైదరాబాద కార్యదర్శి మహేందర్, తాండూరు అధ్యక్షుడు బాల్‌రెడ్డి, వికారాబాద్ నాయకులు శ్రీనికాంత్, రవీందర్ తదితరులు ఉన్నారు.

జిల్లాలో తగ్గిన రోడ్డు ప్రమాదాలు

హైవే పోలీసు స్టేషన్ల సిబ్బందితో నివారణకు చర్యలు

మూడు మండలాల్లోని పోలీసులకు యాంటీ నక్సల్స్ అలవెన్సులు

ఎస్పీ అన్నపూర్ణ

బొంరాస్‌పేట పీఎస్ ఆకస్మిక తనిఖీ చేసి రికార్డుల పరిశీలన



బొంరాస్‌పేట పోలీసు స్టేషన్‌లో మాట్లాడుతున్న ఎస్పీ అన్నపూర్ణ

బొంరాస్‌పేట : గతేడాదితో పోల్చుకుంటే జిల్లాలో రోడ్డు ప్రమాదాలు 200 దాకా తగ్గాయని ఎస్పీ టి.అన్నపూర్ణ వెల్లడించారు. అంతరాష్ట్ర రహదారిపై అక్కడక్కడ ప్రమాదాలు జరుగుతున్నా వాటి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. శనివారం బొంరాస్‌పేట పోలీస్‌స్టేషన్‌ను ఆమె తనిఖీ చేసి పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోలీస్ స్టేషన్ భవనంపై సిబ్బంది ఉండడానికి నిర్మించే బ్యారక్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం స్టేషన్‌లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కడెక్కడ జరుగుతున్నాయి, ఎందుకు జరుగుతున్నాయో విశ్లేషించి నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. అంతరాష్ట్ర రహదారిపై మన్నెగూడ, కొడంగల్‌లో హైవే పోలీస్ స్టేషన్లు ఉన్నాయని వీటిలోని సిబ్బంది కూడా ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నారని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడ్డ వారికి కోర్టులు కూడా శిక్షలు విధిస్తున్నాయన్నారు. జిల్లాలో కలిసిన కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట పోలీస్ స్టేషన్లలో పనిచేసే పోలీసులకు యాంటీ నక్సల్స్ అలవెన్సులు ఇస్తున్నామని చెప్పారు. దొంగతనాలు నివారించడానికి గ్రామాల్లో పెట్రోలింగ్ చేయడానికి పోలీసులకు బ్లూకోల్ట్స్ వాహనాలు ఇచ్చామన్నారు. బొంరాస్‌పేట పోలీస్ స్టేషన్‌లో తక్కువ సంఖ్యలో కేసులు నమోదవుతున్నాయని, ఈ ఏడాదిలో 129 కేసులు నమోదుకాగా వాటిలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. మండల కేంద్రంలో నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను ఔట్ పోస్టుగా ఉంచి అన్ని వసతులతో కూడిన కొత్త పోలీస్ స్టేషన్‌ను అంతరాష్ట్ర రహదారికి పక్కన నిర్మించే ఆలోచన ఉందని, దీనికోసం ప్రయత్నిస్తామని చెప్పారు. ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు పంపాలని డీఎస్పీని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో సిబ్బందికి నివాస గృహాలు నిర్మిస్తే చాలా వరకు నిరుపయోగంగా ఉన్నాయని, ఇక్కడ సిబ్బంది అభిప్రాయాలు తీసుకుని క్వార్టర్స్ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. సిబ్బంది విశ్రాంతి తీసుకోవడానికి ఇబ్బంది ఉన్నందునే పైన బ్యారక్ నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. మూడు మండలాల్లో పనిచేస్తున్న ఇతర జిల్లాలకు చెందిన పోలీసుల బదిలీపై ప్రభుత్వమే నిర్ణయం తీసుకుంటుందన్నారు. అంతకు ముందు పోలీస్ స్టేషన్‌లోని స్టోర్ రూం, కంప్యూటర్ రూం, బందీఖానాలను ఆమె పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లోని పలు రికార్డులను తనిఖీ చేశారు. పోలీసులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట పరిగి డీఎస్పీ శ్రీనివాసులు, కొడంగల్ సీఐ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.



సిబ్బందిని సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎస్పీ